

సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 30 అక్టోబరు 2025 పేజీలు 8


# టిఆర్‌యస్ పార్టీతో సంబంధం లేదు

- దగాపడ్డ ఉద్యమకారుల్లో నేను బాధితురాలినే
- నీళ్ళు, నిధులు, నియమకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం
- పాలమూరు - రంగారెడ్డి ద్వారా నీళ్ళు అందిస్తే రేవంత్‌కే మంచి పేరు
- జాగృతి ఒక సివిల్ సొసైటీ, వాటిద్వారానే పోరాటం
- పాలమూరు ఎమ్మెల్యే బిజెపి వైపా, కాంగ్రెస్ వైపా ?
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో :** టిఆర్‌యస్ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదు అని, ఆ పార్టీ గురించి ఏమీ అడగవద్దు అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి జనంబాట పేరిట బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. సుదర్శన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. కవిత మాట్లాడుతూ కవిత ఇండిపెండెంట్. నా వెనుక



ఎవరు లేరు. నా ముందు ప్రజలు ఉన్నారు అని పేర్కొన్నారు. దగాపడ్డ ఉద్యకారుల్లో నేను కూడా బాధితురాలినే ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామాకాల విషయంలో రేవంత్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారు, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేస్తే మంచి పేరు వస్తుందని రేవంత్‌కు సూచిస్తున్నాము అన్నారు. జాగృతి ఒక సివిల్ సోసైటీ. ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రాధాన్యం అందుకోసమే జనం బాట పోరాటం అని

మిగతా 2లో

# మాతృమరణాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలో మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు అవసరమైన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీహాల్‌లో జరిగిన మాతృ మరణాల సమీక్షా సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని గుండు మల్, దామరగిద్ద, కోటకొండ, ధన్వాడ, నారాయణపేట అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సంభవించిన 8 మాతృ మరణాల గురించి ఆయా కేంద్రాల వైద్యాధికారులు క్లుప్తంగా వివరించారు. ఆయా మరణాలపై కలెక్టర్ వివరణ కోరారు. మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పై వైద్య అధికారులతో చర్చించారు. ఇక ముందు మాతృ మరణాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణీల ఆరోగ్యంపై ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇకపై ప్రతీ మూడు నెలలకు సమావేశం నిర్వహించాలని, కలెక్టర్ సూచించారు. అయితే ప్రసూతి మరణ నివేదిక అనేది ప్రసూతి మరణ సమీక్ష (ఎండిఆర్) నుండి వచ్చే గోప్య పత్రం, ఇది మరణం చుట్టూ ఉన్న పరిస్థితులను విశ్లేషిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ తెలిపారు. ఇది మరణానికి గల కారణాలను మరియు భవిష్యత్తులో ప్రసూతి మరణాలను నివారించడానికి నేర్చుకున్న పాఠాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందరం సమిష్టిగా, సమన్వయంతో

మిగతా 2లో

# వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**మహబూబ్ నగర్ (వనపర్తి) సూర్య ప్రతినిధి:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం చిట్యాల మార్కెట్ యార్డ్ లో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆ వెంటనే వరి ధాన్యం సంచిని తూకం చేసి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రభుత్వం సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తుందని చెప్పారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమయంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి

మిగతా 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర సూర్యన్యూస్:** దేవరకద్ర.నియోజకవర్గంలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టులో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య యువజన క్రీడల శాఖ మంత్రి. వాకిటి శ్రీహరి. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. మరియు జిల్లా కలెక్టర్‌తో కలిసి చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో పాల్గొన్నరూ ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గతప్రభుత్వం మత్స్యశాఖను భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మత్స్యశాఖ పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేశానాన్నారు, ఈ సారి 82 మిల్లీమీటర్ల సైజు 2 లక్షల,50,000వేల.చేప పిల్లలను వదిలామని, మత్స్యకారుల ఆర్థికాబివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం. నార్లనుకుంట గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి రిబ్బన్ కటింగ్ చేసి శ్రీకారం చుట్టారు మరియు అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో గోప్లాపూర్. 1కోటి,50 లక్షలు. మినిగొనిపల్లి .1కోటి,50 లక్షలు. బలుసుపల్లి 1.కోటి,50 లక్షలు. గ్రామాలలో మొత్తం 4కోట్ల 50లక్షల రూపాయలు సంబంధించి పార్కుల సుందరీకరణ కోసం నిధులు విడుదల చేస్తున్నామని మరియు దేవరకద్ర మున్సిపాలిటీలో 3 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు అదేవిధంగా డ్రైనేజ్ నిర్మాణాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ మోడల్‌హౌస్‌ను ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ. దేవరకద్ర అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తున్నటు



వంటి వెక్తి జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి వారు ఏపని అడిగిన వెంటనే చేస్తానని నేను హామీ ఇస్తున్నాను అనిమంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నియోజకవర్గం మండలాలు పల్లెలు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వారు తెలియజేశారు. దేవరకద్ర నియోజక వర్గంకు సంబంధించి అన్ని మండల కేంద్రా లలో మినీ స్టేడియం లను నిర్మించా లని, మూడు మున్సిపాలిటీ కేంద్రాలలో చేపల మార్కెట్లను ఏర్పాటు చేయాలని, మండల కేంద్రాలలో ముదిరాజ్‌కమ్యూనిటీ

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
30 అక్టోబరు 2025

## మాతృమరణాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొ న్నారు. కాంగ్రెస్ వాళ్లు నేను బీజేపీ బీ టీమ్ అని, పని చేసి జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా తగ్గించేందుకు కృషి చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ కే. మల్లికార్జున్, ఐ.ఎం.ఏ. జిల్లా చైర్మన్ డా. మల్లికార్జున్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ శైలజ, పీవోఎంహెచ్ఎన్ డాక్టర్ సుధేష్ణ, డీజీవోహెచ్ఓడీ డాక్టర్ అమిత కుమారి,అసిస్టెంట్ డాక్టర్ తేజస్విని, ఎంపీహెచ్ఈవో గోవిందరాజు, 108 కో-ఆర్డినేటర్ రాఘవేందర్, సూపర్ వైజర్ నర్మద, నర్సింగ్ అధికారిని, ఆయా పీ హెచ్ సీ ల వైద్యులు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాలవద్ద టార్పాలిన్లనుఅందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే అక్కడే ఉన్న వరిధాన్యం ఆరబెట్టేయంత్రాన్ని పరిశీలించిదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్ ని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అదనకు కలెక్టర్ రెవెన్యూ భీమ్య నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

భవనాలను మంజూరు చేయాలని, నియోజక వర్గంలో వెటర్నరీ హాస్పిటలను మంజూరు చేయాలని, వెటర్నరీ ఆసుపత్రులకు నూతన భవనాలను మంజూరు చేయాలని, వెటర్నరీ ఆసుపత్రులలో పశువుల వైద్యానికి సంబంధించిన మెడిసిన్ అందుబాటులో ఉంచాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే జియంఆర్ ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తదనంతరం మంత్రివర్యులు శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం. ఆలోచిస్తూ.. అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్న నాయకుడు దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ అని ప్రశంసించారు, మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాలను సమదృష్టితో చూస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ సీనియర్ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి. దేవరకద్ర మండల మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి మండల అధ్యక్షులు. అంజలి రెడ్డి. మండల ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులుయి అధికారులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీ డీజిల్‌తో ఘరానా మోసం

- వాహనదారులను మోసం చేస్తున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం
- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బాధితుడి ఆవేదన
- గద్వాల జిల్లా వ్యక్తికి టోకరా
- నారాయణపేట జిల్లా పౌర సరఫరాల అధికారికి ఫిర్యాదు చేసిన బాధితుడు



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఆత్మకూర్ కు వెళ్లే రోడ్డు పక్కన బెల్లటూర్ పెట్రోల్ బంకులో కల్తీ డీజిల్ ను విక్రయిస్తూ ఘరానా మోసం చేస్తున్నారని వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేశారు.కల్తీ డీజిల్ విక్రయించడంతో తమ వాహనాలు మరమ్మతులకు గురై తెల్లటి పొగ వచ్చి ఆగిపోతున్నాయన్నారు. ఈ విషయాన్ని పెట్రోల్ బంక్ యాజమానికి చరవాణి ద్వారా జరిగిన మోసాన్ని తెలియజేస్తే దబాయిస్తున్నారని వాపోయాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... ఈ నెల 26వ తేదీన ఆదివారం నాడు జోగులాంబ గద్వాల జిల్లా కేటి.దొడ్డి మండలానికి చెందిన కారు యజమాని ఆత్మకూరు వెళ్ళే రోడ్డు మార్గంలో భారత్ పెట్రోలియం బెల్లటూర్ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంకులో పది లీటర్ల డీజిల్ కొట్టించుకున్నాడు. మార్గ మధ్యలోనే కారు మోరాయించడంతో మెకానిక్ వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ తీరా చూస్తే డీజిల్ లో నీళ్లు కలిశాయని మెకానిక్ తెలిపగా బంక్ యాజమానిని చరవాణి ద్వారా నిలదీయడంతో బంక్ యజమాని తిరిగి బాధితులనే దబాయిస్తూ పెట్రోల్ బంక్ లో జరిగే మోసాన్ని కప్పి పుచ్చుకుంటున్నాడనిబాధితుడుసుభాష్‌తెలిపారు.ఈ విషయంపై బుధవారం నారాయణపేట జిల్లా పౌర సరఫరాల అధికారికి ఫిర్యాదు చేసి పెట్రోల్ బంక్ నిర్వాహకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

## టిఆర్‌యస్ పార్టీతో సంబంధం లేదు

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ వాళ్లు కాంగ్రెస్ బీ టీమ్ అని అంటారు. బీఆర్ఎస్ వాళ్లు ఏదేదో ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. అయితే నాణదక ద్వారా నాస్టాండ్ ఏంటో ప్రజలకు అర్ధమవుతుంది. అందుకు కొంత సమయం పడుతుంది అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయటం లేదు. జాగృతి తరపున షాడో కేబినెట్ వేస్తాం. కేబినెట్‌లో ఉన్న వారిని నీడలా వెంటాడుతాం. ప్రజలకు చేయాల్సిన పనులను చేయిస్తాం. కాంగ్రెస్ వాళ్లకు ఏం రాజకీయం ఉందో? నా రాజీనామా యాక్సెప్ట్ చేస్తే పార్టీ మారిన ఎమ్మెల్యేల రాజీనామాలు యాక్సెప్ట్ చేయాల్సి ఉంటుందేమో? నేను లోకల్ బాడీ ఎమ్మెల్సీని. ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో కూడా తెలియదు. బీసీలకు 42 శాతం వాటా రావద్దా? అగ్ర వర్ణాల్లోనూ రాజకీయంగా ప్రాతినిధ్యం లేని వైశ్యులు ఉన్నారు. ముస్లింలు, లంబాడాలు లేని మొదటి కేబినెట్ ఇది. కనీసం ముస్లింలకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలి కాదా? మహబూబ్‌నగర్‌లో బీసీ జనాభాకు తగిన విధంగా ఎమ్మెల్యేలు ఎందుకులేరు? అని ప్రశ్నించారు. మహబూబ్ నగర్‌టౌన్‌కు కనీసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చేస్తారా లేదా చెప్పండి. తెచ్చావా లేదా పదేళ్ల క్రితమే నిజామాబాద్ లో మేము ఆ పనిచేశాం. ఇప్పటికీ మహబూబ్‌నగర్‌లో మూడు రోజులకొకసారి నీళ్లు వస్తాయా? అది బీఆర్ఎస్ తప్పా, కేసీఆర్ తప్పా అనేది ఇక్కడ చర్చ కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ తప్పులను సవరించండి. ఇక్కడి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీయో, బీజేపీయో తెలియటం లేదు. తమ ప్రభుత్వం 2 లక్షల కోట్లు అప్పు తెచ్చి ఏంచేసిందో... మా దగ్గర 2 లక్షలు కూడా లేవని అంటున్నారు. ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు గమనించారో లేదో? ఇప్పటికే కృష్ణా బేసిన్ నీళ్లను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. గోదావరి నీళ్ల కోసం బనకచర్ల కూడా కట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే ప్రయత్నం కూడా జరుగుతుంది. అదే జరిగితే కృష్ణా ప్రాజెక్టుల కాల్వల్లో క్రికెట్ ఆడుకోవాల్సిందే. చుక్క నీరు రాదని మహబూబ్ నగర్ ప్రజలకు చెబుతున్నా. జడ్చర్ల ఎమ్మెల్యే కు మంచి పీఆర్ స్టంట్ లు ఉన్నాయి. ఇక్కడి సెజ్ ముచ్చట రాగానే ఫోటోలకు ఫోజులు ఇస్తారు. కానీ గతంలో మాట ఇచ్చినట్లు కొల్లూరు మండలం తేవాలి, జడ్చర్ల ప్రభుత్వ హాస్పిటల్‌ను మళ్లీ 100 పడకల హాస్పిటల్ గా చేయాలి అని డిమాండ్ చేశారు. ఉద్దండపూర్, కరివెన రిజర్వాయర్లను తర్వగా పూర్తి చేయాలి. మైనార్టీలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం తగ్గిపోతోంది. ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ వారి సంఖ్య తగ్గుతూ వస్తోంది. మైనార్టీ పొలిటికల్ ఎంపావర్ మెంట్ రావాల్సిన అవసరముంది. మైనార్టీ లకు వ్యతిరేకంగా తెచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లుకు మేము వ్యతిరేకించాం. మైనార్టీల ప్రాధాన్యం పెరగాలని కోరుతున్నా అని వివరించారు.

## వినియోగదారుల కోర్టులోకి.. వర్షపు నీరు

- శిథిలావస్థలో.... వినియోగదారుల కోర్ట్
- పాత కలెక్టరేట్ ప్రాంగణంలోనే...నేటికి కోర్టు కార్యకలాపాలు
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్‌నగర్,సూర్యప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలో వున్న జిల్లా వినియోగదారుల కోర్టులోకి పెద్ద ఎత్తున వర్షపు నీరు చేరింది. మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వినియోగదారుల కోర్టులోకి భారీగా వరద నీరు చేరింది. కోర్టు భవనంలోకి వెళ్లేందుకు వీలు లేకుండా వర్షపు నీరు రావడంతో, బుధవారం కోర్టు కేసులను వాయిదావేశారు. గతంలో పలుమార్లు వర్షపు నీరు చేరడంతో కోర్టు కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగిందని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. పాత కలెక్టరేట్ భవనాన్ని కూల్చిన అనంతరం వివిధ విభాగాలకు కొత్త భవనాలను కేటాయించిన ప్రభుత్వం, అధికారులు జిల్లా వినియోగదారుల కోర్టుకు మాత్రం ప్రత్యేకించి భవనాన్ని కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. కొత్త భవనాన్ని కేటాయించాలని చాలాకాలంగా కోర్టు సిబ్బంది, న్యాయవాదులు డిమాండ్ చేస్తున్న పాత బిల్డింగ్ లోనే కోర్టు కార్యకలాపాలు నేటికీ కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా వినియోగదారుల కోర్టు భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని, కోర్టు పైకప్పు, గోడలు నుండి వర్షపు నీరు లీక్ కాడంతోపాటు కోర్టు భవనం ఎప్పుడు కూలుతుందోనని ప్రవీణ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## 100 రోజుల ప్రణాళికను తప్పకుండా పాటించాలి

### - తిమ్మాజీపేట కేజీబీవీని ఆకస్మిక తనిఖీ - డీఈవో రమేష్ కుమార్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ విడుదల చేసిన 100 రోజుల ప్రణాళికను, ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులను క్రమం తప్పకుండా పాటించాలని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం తిమ్మాజీపేట కేజీబీవిని డీఈవో ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాలను తరగతి గదులను విద్యార్థులు తీసుకునే అల్పాహారం గురించి ఆరా తీశారు. వంటగది శుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, ఎస్ ఓ సుజాత, కేజీబివి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను రెండు రోజుల్లో ప్రారంభించాలి

- బాల్య వివాహాలు అరికట్టేందుకు నవంబర్ 14న మహిళా సంఘాలతో మండలస్థాయి ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**మహబూబ్‌నగర్ (వనపర్తి) సూర్యప్రతినిధి:** జిల్లాలో వరి కోతలు ప్రారంభమయ్యాయి కాబట్టి ఐ.కెపి సభ్యులకు కేటాయించిన అన్ని కొనుగోలు కేంద్రాలను రెండ్రోజుల్లో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఐ.కె.పి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అవసరమైన తూకంయంత్రాలు తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్ లు తదితర పరికరాలను మార్కెటింగ్ శాఖ నుండి తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఇప్పటికే శిక్షణ పొందిన సిబ్బంది ఖచ్చితంగా ఉండాలని అలా కాకుండా శిక్షణ పొందని వ్యక్తిని పెట్టి కొనుగోలు చేస్తే సంబంధిత ఎ.పి.యం పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం సేకరణ విషయంలో రాజీ పడవద్దని, నియమ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని సేకరించాలని, అందుకు రైతులకు సైతం తేమ, తాలు విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడానికి నవంబర్ 14న అన్ని మండల కేంద్రాల్లో మహిళా సంఘాల సభ్యులతో, గ్రామ పెద్దలు, కుల పెద్దలతో అవగాహన కార్యక్రమం చేపట్టాలని, బాల్య వివాహం వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగే అవకాశం ఉంటే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబరు కు సమాచారం ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. విద్యాలయాల నుండి మధ్యలోనే చదువు మానేసిన అమ్మాయిల జాబితా ఇవ్వడం జరిగిందని, జాబితా ప్రకారం ఇళ్లకు వెళ్ళి అమ్మాయి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి విద్యాలయాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎ.పి.యం లను ఆదేశించారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతి మండలం నుండి స్వయం సహాయక సభ్యులకు కనీసం ఒక యూనిట్ నెలకొల్పే విధంగా ఎ.పి.యం లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్లు కట్టుకోడానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని తద్వారా వారు అధిక వడ్డీకి రుణాలు తీసుకోకుండా తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు పొంది ఇల్లు నిర్మించుకుంటారని తెలియజేశారు. ఎక్కడైనా బ్యాంకర్లతో సమస్యలు ఉంటే సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. పి.డి.డిఆర్డిఓ ఉమాదేవి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్ సహాయ లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి, డి.పి.యంలో, ఎపియంలు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్టిఎఫ్ 80 వసంతాల గోడపత్రిక విడుదల



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాల విద్యాసదస్సుకు సంబంధించిన సన్నాహక సమావేశం బుధవారం మహబూబ్ నగర్ ఆర్వీఎంభవన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్, ఐఫా ఉపాధ్యక్షుడు కావలి అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో కటకం రమేష్ మాట్లాడుతూ ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సంఘం గత 80 సంవత్సరాలుగా విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల ఎనలేని కృషి చేసిందని పేర్కొన్నారు. టెట్ రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేయడం జరిగిందని తెలిపారు. తొందర్లోనే పిఆర్సి, పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్స్, ఇతరత్రా ఏరియర్స్ బిల్స్ సంబంధించి అన్ని విడుదల చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ హెల్త్‌కార్డ్స్ కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించారు. 190 జీవోకు సంబంధించి శాశ్వత ప్రతిపాదికన స్థానికత ఆధారంగా అందరినీ అడ్జస్ట్ చేయాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. డాక్టర్ మొక్తాల మురళీ, స్వామి, రవీందర్ రెడ్డి భాస్కర్, కాశీం, సతీష్ కుమార్, యాదగిరి, రామ్ రెడ్డి, రమాకాంత్ పాల్గొన్నారు.

## ఐడిఓసిలో గల కంట్రోల్ రూమ్ తనిఖీచేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ బుధవారం ఉదయం భారీవర్షల కారణంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల కంట్రోల్ రూమ్ తనిఖీ చేయడం జరిగింది. అలాగే మూసాపేట్ మండలం నుంచి తహసీల్దార్‌లతో వీసీ తీసుకున్నారు. భారీ వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా చెరువులు, కాలువలు పరిశీలించాలని మరియు నీరు రోడ్డు పై ప్రవహిస్తున్నపుడు రోడ్డు ను ఇరు వైపుల ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీ గాని బారికేడ్ గాని ఉంచి అటు వైపు ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు.

## కేటిదొడ్డి ఎస్ఐపై వేటు : ఏఆర్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు



**కేటి దొడ్డి సూర్యా న్యూస్ :** కేటిదొడ్డి: పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది చేస్తున్న అవినీతీ, అక్రమాలపై గత కొన్ని రోజుల నుంచి మీడియాలో వరుస కథనాలు వెల్లువడాయి. పోలీస్ అధికారిగా చేయాల్సిన విధులు చేయకుండా, గతంలో నమోదైన కేసుల్లో దర్యాప్తు తోపాటు విధుల్లో ఆలసత్వంతో వ్యవహారించినందుకు ఇటీవల బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ కేటిదొడ్డి ఎస్ఐ, కానిస్టేబుల్ ను ఏఆర్ కు అటాచ్ చేశారు. పోలీసులు అంటే ప్రజలకు నమ్మకం ఉండాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగియుండి శాంతిభద్రలను కాపాడాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల అలసత్వం వహించిన లేదా ప్రజలకు అందుబాటులో లేకపోయినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అధికారులకు హెచ్చరించారు.

## జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థినికి సన్మానం




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు చదువుతున్న సుప్రియ కర్ణాటక రాష్ట్రంలోని దావనగెరి జిల్లాలో జరుగుతున్న జాతీయస్థాయి ఖో-ఖో క్రీడా పోటీలలో కాంస్య పథకం సాధించారు, బుధవారం కళాశాల ప్రిన్సిపల్ యామిని సుప్రియను శాలు వతో సన్మానించి అభినందించారు, అదేవిధంగా పిఈటిలు బాలశ్రీ,లలితలను అభినందించారు, భవిష్యత్తులో మరెన్నో పతకాలు సాధించి కళాశాలకు పేరు తేవాలని ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# సింథటిక్ ట్రాక్ పై కరువైన “చెత్త “శుద్ధి

- కొనసాగుతున్న గ్యారేజీ గదుల నిర్మాణం
- క్రీడా ప్రాంగణ ఆవరణలో పిచ్చి మొక్కలు
- అధికారుల పర్యవేక్షణ లోపం





**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాలో భాగంగా 2022లో సింథటిక్ ట్రాక్ నిర్మాణ నిమిత్తం ఇప్పటికీ ఎనిమిది కోట్లఆరులక్షలు మంజూరు చేసింది. ఇంకా రావలసిన నిధులు 13 లక్షలు. అయితే సింథటిక్ నిర్మాణం ప్రపోజల్సు 12 కోట్ల 99 లక్షలు. సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనులు 2022 ప్రారంభమై 2023 అక్టోబర్ మూడున పూర్తి అయ్యాయని పియువిసిజిన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ పూసరమేష్ బాబు తెలిపారు. ఈ సింథటిక్ ట్రాక్ లో ఫీల్డ్ ఈవెంట్స్- లాంగ్ జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్, పోల్ జంప్, మరియు త్రోయింగ్ ఈవెంట్స్ లో భాగంగా షార్ట్ పుట్, జావలిన్,డిస్కస్, హేమర్స్ పోటీలు నిర్వహించడానికి మరియూ ప్రాక్టీస్ చేయడానికి కూడా అనుకూలంగా ఉంది. ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఎడ్యుకేషన్ పియుపీడీ డాక్టర్ వై శ్రీనివాసులు మాట్లాడుతూ సింథటిక్ ట్రాక్ నిర్వహణలో భాగంగా ఫీల్డ్ ఈవెంట్స్ మరియు త్రోయింగ్ ఈవెంట్స్‌లో మెలకువలు నేర్పడానికిఅథ్లెటిక్ కోచ్‌ను నియమిస్తే బాగుంటుందని పాలమూరు విశ్వవిద్యాలయ విసి జిఎం శ్రీనివాస్ మరియు రిజిస్టర్ రమేష్‌బాబు దృష్టికికూడా తీసుకువెళ్లాలని చెప్పారు. ఫీల్డ్ ఈవెంట్స్ మరియు త్రోయింగ్ ఈవెంట్స్ ఉదయం 6 నుంచి 8 వరకు, సాయంత్రం 4 నుంచి 6 వరకు విద్యార్థులు ప్రాక్టీస్ చేస్తున్నారని తెలిపారు. ఈ సింథటిక్ ట్రాక్లో ఇప్పటికే పలు జిల్లా స్థాయి పోటీలు కూడా నిర్వహించారు. పాలమూరు విశ్వవిద్యాలయ అధ్యాపక, ఆధ్యాపకేతర బృందానికి కూడా వివిధ పోటీలు నిర్వహించారు. సరిఅగు శిక్షణ మరియు కోచ్ ను నియమిస్తే పాలమూరు విశ్వవిద్యాలయం నుండి క్రీడా విభాగంలో, క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయి నుండి జాతీయస్థాయిలో కూడా రాణించడానికి పాలమూరు యూనివర్సిటీ ఒక వేదికగా మారుతుంది. పాలమూరు యూనివర్సిటీ విసి మరియు రిజిస్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ దృష్టి సారించి యువ క్రీడాకారులను ప్రోత్సహించి వారి బంగారు క్రీడా భవిష్యత్తుకు మార్గదర్శకులై ముందుకు నడిపించాలి. కానీసింథటిక్ ట్రాక్‌చుట్టూ పిచ్చి మొక్కలు దర్శనమిస్తు న్నాయి. ట్రాక్ ఇరువైపులా కొన్ని ప్రదేశాలలో నీరు నిలువ ఉండడంతో ట్రాక్ దెబ్బతినే అవకాశం కూడా లేకపోలేదు. పర్యవేక్షిస్తున్న అధికారులు చెత్తశుద్ధి కార్యక్రమము మరియు పిచ్చిముక్కల తొలగింపును యుద్ధ ప్రాతిపదికన చేపడితే కోట్ల వ్యయంతో నిర్మించిన సింథటిక్ ట్రాక్ను భావితరాల క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుంది. పియుపీడీ డాక్టర్ వై శ్రీనివాసులు మాట్లాడుతూ, పిచ్చి మొక్కలను త్వరలో తొలగిస్తామని, సింథటిక్ ట్రాక్ దెబ్బతినకుండా పర్యవేక్షిస్తామని అన్నారు.



# ఇంటి శిథిలాల కింద చిక్కుకున్న మహిళను ప్రాణాలతో రక్షించిన టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని హజికన్‌పేటకు చెందిన చింతామణి అనే మహిళ ఇల్లు తీవ్ర వర్షాల కారణంగా రాత్రి సుమారు 11 గంటల సమయంలో కూలిపో యింది. ఈ ఘటనలో చింతామణి శిథిలాల కింద చిక్కుకొని, కేవలం తల మాత్రమే బయటకు కనిపించింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక యువకులు వెంటనే నారాయణపేట టౌన్ పోలీసులకు సమాచారం అందించగా, టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో ఎంతో కష్టపడి సుమారు అరగంట పాటు శ్రమించి చింతామణిని సురక్షితంగా బయటకు తీశారు. తదుపరి ఆమెను పోలీసు వాహనంలో నారా యణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజే శారు. ప్రస్తుతం ఆమె ప్రాణా పాయం లేకుండా చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాల సమయంలో పాత, బలహీనమైన ఇళ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి ప్రమాదం గమనించినా వెంటనే నారాయణపేట పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బందిని తక్షణ స్పందనతో మహిళ ప్రాణాలను కాపాడినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు సూచిస్తూ వర్షాకాలం సమయంలో మట్టి మిద్దె ఇండ్లలో లేదా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించకూ డదని, నిరంతరం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అన్నారు లోతట్టు ప్రాంతాల్లో ఉండరాదని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# పత్తి కొనుగోళ్లు నిలిపివేతపై రైతుల ఆందోళన



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని విజయ పత్తి పరిశ్రమలో బుధవారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు తాత్కాలికంగా మూసివేయడం తో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోళ్లు నిలిపివేతకు నిరసనగా రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో నారాయణపేట %-%మక్తల్ మార్గంలో రెండు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు బారులు తీరగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాల కారణంగా తేమ శాతం పెరిగిందని, 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయలేమని సీసీఐ అధికారులు ప్రకటించారు. అయితే, ముందస్తుగా టైం స్లాట్ నమోదు చేసుకున్నామని, ఎలాంటి సమాచారం లేకుండా కొనుగోళ్లు నిలిపివేయడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు, కూలీల ఖర్చు ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. పత్తి దిగుబడి తగ్గి ఇప్పటికే నష్టాల్లో ఉన్నామని, కొద్దిపాటి పంటను అమ్ముకునేందుకు కూడా నిబంధనలు అడ్డుగా నిలుస్తున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న మక్తల్ సీఐ రామ్ లాల్, ఊట్కూర్ ఎస్సై రమేష్ బలగాలతో అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. తహసీల్దార్ చింత రవి, నారాయణపేట మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి ధర్నా స్థలానికి వచ్చి సీసీఐ అధికారులతో చర్చలు జరిపారు. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్లు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. పత్తికి 8 నుండి 12 శాతం తేమ నిబంధన విధించడంతో, వాతావరణ మార్పుల వల్ల తేమ శాతం పెరిగిన పత్తిని కొనుగోలు చేయడం లేదని రైతులు తహసీల్దార్‌కు విన్నవించారు. తేమ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## వాగులో కొట్టుకుపోయిన 100 క్వింటాళ్ల మొక్కజొన్న

**- సుమారు రెండు లక్షల వరకు నష్టం**
**- బాధిత రైతు వెంకట్రాం ఆవేదన**



**లింగాల, సూర్య న్యూస్:** ఆరుగాలం కష్టపడిన దానికి మంచి దిగుబడి వచ్చిందని అప్పులు తిరుతాయానే రైతు ఆశలపై తుఫాన్ నీళు గుమ్మరించింది. అమ్మకానికి సిద్ధంగా ఉంచిన మొక్కజొన్న ధాన్యం నీట కొట్టుకొని పోయి రైతుకు దుఃఖన్ని మిగిలించింది. వరద ఉధృతికి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 100 క్వింటాళ్ల దాక మొక్కజొన్న కొట్టుకోపోవడంతో రెండు లక్షల దాక నష్టం వాటిల్లింది. మండల కేంద్రమైన లింగాలకు చెందిన బాధిత రైతు వెంకట్ రామ్ తెలిపిన వివరాలప్రకారం తాను పండించిన మొక్కజొన్నను తన పొలం సమీపంలో ఆరబెట్టి అక్కడే నిల్వ ఉంచుకున్నట్లు తెలిపారు. మంగళవారం రాత్రి ఎప్పటి మాదిరిగానే మొక్కజొన్న ధాన్యం కుప్పకు కవర్లతో కప్పి ఇంటికి వచ్చేసినట్లు తెలిపారు. బుధవారం ఉదయం వెళ్లి చూసేసరికి పెద్దవాగు ఉధృతంగా ప్రవహించడంతో నీటి ఉదృతికి అమ్మకానీకి నిల్వ ఉంచిన మొక్కజొన్న ధాన్యం కుప్ప మొత్తం కొట్టుకపోయయిఅందన్నారు. కొట్టుకుపోయిన మొక్కజొన్న సుమారు 100 క్వింటాళ్ల దాకా ఉంటుందని, 2లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు రోదిస్తూ తెలిపారు.మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి కొనుగోలు చేస్తానని చెప్పి కొనకుండా కొద్ది రోజులుగా నిర్లక్ష్యం చేశాడని, ఈతరులకు అమ్మిఉంటే ఈ నష్టం వచ్చేది కాదేమోనని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరాడు.

## ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీలు

**- మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న**



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుపోయినట్లు ఉండవెల్లి మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావే శాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలోని 2024.25 సంవత్స రానికి సంబంధించిన పన్నుల పైన సామాజిక తనిఖీ బృందం సర్వే ఈనెల 31 నుంచి చేస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని సుమారు 200 పైగా పనులు కోటి 50 లక్షల నిధులు పనులు సంబంధించిన జరిగినట్లు వారు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీల నిమిత్తం నివేదిక తయారుచేసి ప్రజా సేకరణ ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. గ్రామాల్లోనూ జరిగిన అభివృద్ధి పనులపైక్షేత్రస్థాయిలో పరిశీల చేపట్టడం జరిగేందుకు ఉన్నతాధికాలా ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఏపీవో సౌజన్య టెక్నికల్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**గోపాలపేట సూర్య:** ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని, జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో తప్పనిసరి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా తనిఖీ చేశారు రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి అటెండెన్స్ వివరాలను తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని ఆదేశించారు అదేవిధంగా మలేరియా డెంగ్యూకు సంబంధించిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో రూపొందించిన హెల్త్ యాప్ లో టిబి స్క్రీనింగ్ డయాబెటిస్ స్క్రీనింగ్ కు సంబంధించిన రిపోర్టులను అప్లోడ్ చేయాలని ఈ విషయంపై ఆలస్యం చేయవద్దని కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు పోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి తాసిల్దార్ తిలక్ రెడ్డి మండల వైద్యాధికారులు పరిమళ చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధిని గాలికి వదిలేశారు

**- బిఆర్ఎస్ ఆయంలోకాంగ్రెస్ కౌన్సిలర్లకి ముందు ప్రధాన్యత ఇచ్చాం**



**పెబ్బేరు. సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ. మండల అభివృద్ధిపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సీత కన్ను వేశారని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్, వైస్ఛైర్మన్లు కరుణశ్రీ, కర్రెస్వామిలు ఆరోపించారు. బుధవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో వారు మాట్లాడారు. మంగళవారం నాడు కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి గత బీఆర్ఎస్ పాలకవర్గం, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీని అభివృద్ధి చేయలేదని అవాక్కులు, చావాక్కులు పేల్చారని అన్నారు. రూ. 4 కోట్ల మిగులు బడ్జెట్ను డివైడర్ పేరిట వాడుకొని కమీషన్ దందాలు చేశారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మున్సిపాలిటీలో ఏ పని చేయాలన్నా ముందుగా బీఆర్ఎస్ కౌన్సిలర్ల కంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకే అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రతితీర్మాణం వారి ఆమోదం పొందిన తరవాతనే ప్రతిపాదించేవారిమని చెప్పారు. ఆనాడు మిగులు బడ్జెట్ వాడుకున్నారని ఎందుకు ప్రశ్నంచలేదు అని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నామని సమాచారం తెలుసుకొని ఒక రోజు ఎమ్మెల్యేతో భేటీ అయి వాట్సాప్ గ్రూపుల్లో ఆ విషయాన్ని పోస్ట్ చేసి తాము నిజాయితీగా చేసిన ధర్నాను అభాసుపాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పాలకవర్గం కాలపరిమితి ముగిశాక అధికారులే మున్సిపల్ కార్మికులతో అన్ని పనులు చేయిస్తున్నారని చెప్పారు. దీంతో రోజూ రావాల్సిన చెత్త ట్రాక్టర్లు 3 రోజులకోసారి వస్తున్నాయని, చెత్త ఎక్కడ పడితే అక్కడ వేస్తుండటంతో దోమలు వ్యాపించి పిల్లలు, పెద్దలు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. ఫాగింగ్ కూడా సరిగా చేయడంలేదని అన్నారు. స్లమ్ ఏరియాలుగా ఉన్న 1, 2, 9 వార్డుల్లో డ్రైనేజీని సరిచేసి సీసీ రోడ్లు వేయించింది తమ హయాంలోనే అని చెప్పారు. మా ఎమ్మెల్యే నిధులు తెచ్చాడు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతోనే తమ పిరియడ్లో 4 కి.మీల మేర మెయిన్ రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ జరిగిందని చెప్పారు. ఇక ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెబ్బేరు పట్టణ అభివృద్ధిని మరిచి వనపర్తిలో కొత్త కొత్త చెత్త ట్రాక్టర్లు, మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ రకాల పనులు, కాలనీల్లో ఇంటింటికీ మర్నింగ్ వాక్ చేసి ప్రజల సమస్యలను తెలుసుకుంటాడు కానీ పెబ్బేరు అభివృద్ధిని గాలికొదిలేశాడని విమర్శించారు. సంతకు మేము 16 ఎకరాలు తీసుకొచ్చినం.. మీరు 30.19 ఎకరాలు తీసుకొస్తామని గాలి మాటలు చెప్పారు తీసుకురండి అని సవాల్ విసిరారు. అవసరమైతే పెబ్బేరు అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులతో డిబెట్ పెట్టి ప్రజల మధ్యలో కూర్చొని ఎలాంటి చర్చకైనా తాము సిద్ధమని సవాల్ విసిరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, నాయకులు చిన్న ఎల్లా రెడ్డి, పార్వతి, రాజశేఖర్, భారతమ్మ, సాయి రెడ్డి, వేణు, మోహన్న, బాలస్వామి, కతలయ్య, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బనద ఎల్లమ్మ ఆలయం పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతుంది

**- శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి**





**కృష్ణ సూర్యన్యూస్:** శ్రీ బనద ఎల్లమ్మ అమ్మ వారి ఆలయం రాబోయే రోజులో పుణ్య క్షేత్రంగా విరాజీలుతుందని అంభా త్రయ క్షేత్ర శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వాములు అన్నారు. బుధవారం మండలంలోని కున్సి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ బనద ఎల్లమ్మ అమ్మవారి ఆలయ నూతన నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా స్వామి పాల్గొని మాట్లాడారు. శ్రీ బనదా ఎల్లమ్మ అమ్మ వారి నూతన దేవాలయం నిర్మాణంలో ప్రతి ఒక్కరు భక్తులు, ప్రజలు తమ వంతుగా తను, మన ధనం ,సహాయం, సహకారులు అందించాలని అన్నారు. రాబోయే రోజులో భక్తుల సంఖ్య పెరగడమే కాకుండా ఇక్కడ పుణ్య క్షేత్రంగా విరాజీలుతూ ప్రజలు, భక్తులు, పంటలు, పశువులు ఆధ్యాత్మిక క్షేత్రంగా కొలిచిన భక్తాదులకు కొంగు బంగారంగా వెలుగొందుతుందన్నారు. అంతకుముందు మహాస్వాము లను పూర్ణ కుంభంతో గ్రామస్తులు, భక్తులు ఘనంగా స్వాగతించారు. అనంతరం బనద ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అదేవిధంగా నూతన మందిర శిలా నిర్మాణ స్తంభాలకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాములవారికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శరణప్ప,సుగురయ్య స్వామి మాజీ సర్పంచ్ సోమశేఖర్ గౌడ్,మాజీ మార్కెట్ చైర్మెన్ రాజప్ప గౌడ,డి. రామ్చందర్ మాస్టర్, రుద్రప్ప సౌకారి,శివరాజప్ప సౌకారి,పట్వారి సిద్దప్ప మాస్టర్, నల్లే నర్సప్ప,కానపూర్ శరణప్ప గౌడ, మహదేవప్ప,పల్డొడి శరణప్ప గౌడ, నాగేంద్ర, బాబు గౌడ్, నల్లే సాయిబన్న,ఖాన్ దొడ్డి శ్రీనివాస్, నారాయణ, పల్లె సురేష్,సుదర్శన్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ ఆలయ ప్రతిష్టను కాపాడండి

**- కమిషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీకి మోరపెట్టుకున్న అలంపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**





**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ ఆలయ ప్రతిష్ట ను కాపాడండి అంటూ కమిషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీని అలంపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెరపెట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠంగా పేరుగాంచిన శ్రీ జోగులాంబ, బాలబ్రహ్మేశ్వర, నవబ్రహ్మఆలయాలు మన నియోజకవర్గానికి ఆధ్యాత్మిక శోభను, రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకు వచ్చాయి. ఈ క్షేత్రం రోజురోజుకూ నిండు పున్నమిలా వెలుగొందాలని, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలవాలని ప్రతి భక్తుని ఆశ. అయితే ఇటీవల ఆలయ పరిపాలన.. టెండర్ల నిర్వహణలో, కూరగాయల సరఫరా అంశంలో చోటుచేసుకున్న పరిణామాలు విచారకరం. అనేక తప్పిదాల కారణంగా కులమత వివాదాల రూపంలో ఆలయాల గౌరవానికి నష్టం కలగడం మా అందరినీ తీవ్రంగా బాధిస్తోంది. అలంపూర్ జోగులాంబ అనగానే ప్రజల మనసులో ఒక మహిమాన్విత ప్రదేశం, ఆధ్యాత్మికతకు కేంద్రం అనే భావన కలగాలి. కానీ ఇటీవలి పరిస్థితులు ఆ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. ఇంత జరుగుతున్నా... సంబంధిత అధికారి ఈ వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టాల్సింది పోయి, ఒక వర్గంతో కలిసి ఆలయ ఆవరణలో మీడియా సమావేశాలు పెట్టడం, టెండర్లపై పక్షపాత లేఖలు తీసుకోవడం, ఉద్యోగులు కూడా వారి ఉద్యోగ నియమావళికి విరుద్ధంగా ఆలయం బయట నిరసనలు చేయడం వంటి ఫోటోలను వారే సామజిక మధ్యమాలో పోస్ట్ చేయడం ఆలయాల పవిత్రత కి, రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయి. మేము, అలంపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఈ పరిణామాల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాం. ఆలయ గౌరవాన్ని కాపాడే దిశగా, ఈ వివాదాలకు ముగింపు పలికేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నాం. అలంపూర్ ఆలయాల శోభ తిరిగి చిగురించాలని, ఆధ్యాత్మిక వాతావరణం పునరుద్ధరించాలి అనేదే ఇది మా అభ్యర్థన అని అన్నారు.

## పత్తి స్లాట్ రద్దు చేసుకోండి : మార్కెట్ కమిటీ చైర్మెన్ శివారెడ్డి

**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట మార్కెట్ పరిధిలోని భాగ్యలక్ష్మి, విజయ కాటన్ మిల్లులో పత్తి విక్రయించేందుకు ఈ నెల 30,31 తేదీల్లో రైతులు బుక్ చేసిన స్లాట్ లని రద్దు చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. భారీ వర్షాల కారణంగా మిల్లుకు పత్తి అమ్మకానికి తీసుకువస్తే సి సి ఐ వర్షంలో తీసుకోరని తెలిపారు.రైతులు గమనించి మళ్ళీ స్లాట్ ప్రారంభించిన ప్పుడు తిరిగి స్లాట్ బుక్ చేసి అమ్మకానికి తీసుకురావాలని కోరారు.

## వరద నీటిలో చిక్కుకున్న కారు –తప్పిన పెను ప్రమాదం

### - స్పందించిన సింగిల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి



**లింగాల, సూర్య న్యూస్:** ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులో చిక్కుకుపోయిన కారును వెలికి తీయడానికి సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి తక్షణమే స్పందించడంతో ప్రాణాపాయస్థితి నుంచి ఒక వ్యక్తిని బయటపడడంతో పెను ప్రమాదం తప్పింది. లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి నుండి అవుసలికుంట గ్రామాల మధ్య గల ప్రధాన రాహదిరి పై నుండి తుఫాన్ కారణంగా వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. అంబటిపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి మంగళవారం ఉదయం అంబటిపల్లి నుండి లింగాలకు ప్రయాణిస్తుండగా మార్గం మధ్యలో ప్రవహిస్తున్న వాగులో స్విఫ్ట్ కారును వాగు దాటించే ప్రయత్నం చేయడంతో వరద ఉధృతికి కారు కొద్ది దూరం కొట్టుకుపోయి వరద నీటిలో చిక్కుకుంది.సంఘటన గూర్చి సమాచారం తెలుసుకున్న సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి గ్రామస్తులను అప్రమత్తం చేస్తూ హుటా హుటిన జెసిబిని సంఘటన స్థలానికి తీసుకెళ్లారు.నీటి మధ్యలో ఉన్న కారుకు తాడుతో కట్టి జెసిపి సహాయంతో గ్రామస్తులు బయటకు తీశారు.అదేవిధంగా వెంకటరెడ్డిని కూడా సురక్షితంగా త్రాడు సహాయంతో బయటకు తీసుకు వచ్చారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎటుచేస్తున్న వాగులు వంకలు ప్రమాదస్థాయికి మించి పారుతున్నాయని ప్రజలువాగులు దాటడం సురక్షితం కాదని తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మెలని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి సూచించారు.

## ఎడతెరిపి లేని వర్షం సంభవించిన జనజీవనం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండలంలో రెండు రోజులుగా ఏడతెరిపి లేని వర్షం కురువడంతో జనజీవనం స్తంభించిపోయింది, చెరువులు కుంటలు నిండి అలుగు పారుతుండగా, మరోవైపు గౌరెడ్డిపల్లి, గట్టు రాయిపాకుల, అనంతసాగర్, తదితర చోట్ల వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో ప్రజల రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి, రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ పొలాల నుంచి వరద నీరు ఊరి వీధుల గుండా పారింది, ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రాలే నీ పరిస్థితి నెలకొంది, వివిధ చోట్ల వరి పంటకు నష్టం వాటిల్లింది, అచ్చంపేట,నాగర్ కర్నూల్ ప్రధాన రహదారి వెంట బుధవారం బస్సులు వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి, తుమ్మనిపేట వాగు పొంగి పొర్లడంతో ప్రధాన రహదారిపై రాకపోకలు ఆటంకం ఏర్పడి స్తంభించాయి, తెలకపల్లి మండల కేంద్రం నుంచి నాగర్ కర్నూల్ వైపు బస్సులు నడవక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు, మండల స్థాయి అధికారులు వర్షాల కారణంగా వివిధ జాగ్రత్తలు సూచనలు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## తుఫాన్ బీభత్సం నేలకొరిగిన వరి పైరు

### - పాత ఇళ్ల ధ్వంసం - బిజినపల్లి అతలాకుతలం






**బిజినపల్లి సూర్యన్యూస్:** గత రెండు రోజులుగా ఏర్పడిన తీవ్ర తుఫాను ప్రభావంతో బిజినపల్లి మండలం అతలాకుతల మైంది ఒక్కసారిగా విజృంభించిన తుఫాను దాటికి మండలం మొత్తం ఉలిక్కిపడింది ఎన్నడూ లేని విధం గా ఈ సంవత్సరం వర్షాలు అధికంగా ఉండడంతో పత్తి మొక్కజొన్న పంటలు గతంలోనే తీవ్రంగా నష్టపోయాయి కొద్దో గొప్పో రైతులకు ఊరటగా ఉంటాదను కున్న వరి పంట సైతం మంగళవారం నుండి ప్రారంభమైన తుఫాను రైతులకు కన్నీటిని మిగిలించింది చేతికొచ్చిన వరి పంట నీట మునగడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు మండలంలోని వసంతాపూర్ వట్టెం కారుకొండ ఖానాపూర్ మంగళూరు బిజినపల్లి వంటి గ్రామాలలో వరి పంట పూర్తిగా ధ్వంసం అయింది దానికి తోడు శిథిలావస్థకు చేరుకున్న పాత ఇల్లు సైతం కూలిపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అదేవిధంగా ఎడతెరిపిలేని వారసలకు మూగజీవులు సైతం ఇబ్బందులను ఎదుర్కొంటు న్నాయి గొర్రెలు మేకల వంటి మూగజీవులు అధిక వర్షాలకు రోగాల బారిన పడి చనిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు ఒక్కసారిగా తీవ్ర తుఫాను రావడంతో బిజినపల్లి మండలం ఉలిక్కిపడింది పంటలు మూగజీవాలను కోల్పోయిన రైతులను ప్రభుత్వం పెద్ద మనసుతో ఆదుకోవాలని కోరుతున్నారు.

# భారీ వర్షాలకు నేలకొరిగిన వరిపైర్లు

### - ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతుల వేడుకలు





*వాగు పరివాహక ప్రాంతపు పంట పొలాలు కొట్టుకుపోయాయి*

**కోడేరు, సూర్య న్యూస్:** ఆకాశంలో మబ్బులు కమ్ముకుంటున్న వేళ వరి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని పంటలను కాపాడుకుంటూ వస్తున్న రైతులకు తుఫాను వర్షం కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది అంటున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో చేతికొచ్చిన వరిపైర్లు నేలకొరిగి నష్టం వాటిల్ల చేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన వరి పంట చేతికి వస్తున్న తరుణంలో భారీ వర్షాల కారణంగా వరిపైర్లు నేలకొరిగి నష్టాలు మిగులుస్తున్నాయని రైతులు వాపోతున్నారు. గత సీజన్‌కంటే ఈ సీజన్లో అధిక వర్షాలు కురుస్తుం డడంతో జోరుగా పంటల సాగు చేపట్టారు. కొంత మంది నేరుగా వెదజల్లే పద్ధతిలో, నారు నాటే యంత్రంతో మరియు మరికొంతమంది కూలీల చేత నాట్లు వేసి పంటలు సాగు చేశారు. కాగా వాతావరణ మార్పులతో అధిక వర్షాలు కురుస్తుండడంతో వరి పంటలకు తెగుళ్ళు సోకడం తో పెట్టుబడులు తడిసి మోపెడై తీవ్ర నష్టాలకు గురవుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెగుళ్ల నివారణ కోసం గతం కంటే ఈసారి అధిక డబ్బులు పెట్టి కీటక నాశని మందులు పిచికారి చేయడం వల్ల రైతులకు అధిక భారమైందంటున్నారు. గత సంవత్సరం భారీ వర్షాలు ఇంత మాత్రం లేకపోవడంతో పండించిన పంట కనీస దిగుబడి అయినా చేతికి వచ్చిందని, ఈ సంవత్సరం పెట్టిన పెట్టుబడి పెరిగిపోయి దిగుబడి కూడా వచ్చే స్థితిలో లేదని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వేసిన వరి పంట గింజ దశకు వస్తున్న తరుణంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో వరిపైర్లు నేలకు ఒరిగి నష్టాలు మిగిల్చి రైతన్న కంట్లో కన్నీరు చూస్తున్నాయని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు.

**మినుములు వేసిన రైతులు అతలాకుతలం :** మండలంలోని పలు గ్రామాల్లో మినుములు వేసేందుకు రైతులు వ్యవసాయ భూములను సిద్ధం చేసి గత కొన్ని రోజుల క్రితం మినుములు సాగు చేయగా ఎడతెరిపి లేకుండా కురు స్తున్న వర్షాలతో మినుము పంటలు మొలకెత్తలేదని మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం మినుములు సాగు చేసేందుకు మొదటిసారి వేయగా కురుస్తున్న వర్షాలతో మొలకెత్తక పోవడంతో మళ్లీ రెండవసారి మినుములు సాగు చేశారు. అయినప్పటికీ మినుములు మొలుస్తున్న తరుణంలో మళ్లీ తుఫాన్ రావడంతో మళ్లీ మినుములు మొలకెత్తకపోగా ఈ భారీ వర్షాల కారణంగా నేల కోతకు గురై విత్తనాలు కొట్టుకుపోయాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.



ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా వరి నాట్లు నాటిన కొన్ని రోజులకు వాగు ఉధృతంగా ప్రవహించి వరి నారు కొట్టుకుపోయింది. అయినప్పటికీ పంట కొట్టుకుపోయిన చోట్ల మళ్లీ నాట్లు వేసి పంట సాగు చేశాను. ఈ వర్షాల కారణంగా పంటలకు విపరీతమైన తెగులు సోకి అధిక పెట్టబడులు అయ్యాయి. అయినప్పటికీ పంట చివరి దశలో ఉండడంతో మళ్లీ కురుస్తున్న వర్షాల కారణంగా పంట నేలకు ఒరిగి నష్టం వాటిల్లుతున్నది. అదేవిధంగా నేడు కురిసిన తుఫానుకు భారీ వరదలు సంభవించి వాగు పరివాహక ప్రాంతపు మా పంట పొలాలు కొట్టుకుపోయాయి. ప్రభుత్వం సర్వే చేసి రైతులకు న్యాయం చేయాలి.

**– తుమ్మల బాల పీరు, రైతు, కోడేరు**

**రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**



ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా పెట్టుబడులు అధికమై రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. వరి సాగుచేసిన రైతుల పొలాల్లో భారీ వర్షాల కారణంగా వరిపైర్లు నెలకు వరిగాయి. అదేవిధంగా మినుములు సాగుచేసిన రైతులు ఈ సంవత్సరం ఒకటికి రెండు దఫాలుగా విత్తనాలు వేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారులు సర్వే చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి. అదేవిధంగ. ప్రభుత్వం రైతులను గమనించి పంట నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి.

***– ఎం.శ్రీనివాసులు, తెలంగాణ రైతు సంఘంజిల్లా ప్రధానకార్యదర్శి, కోడేరు***

## అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి - పిఆర్‌టియు తెలంగాణ డిమాండ్

### - తప్పుడు ధ్రువపత్రాలు


### - డీఈవో కార్యాలయ సిబ్బంది ప్రోత్బలంతో డిప్యూటేషన్లు



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహి స్తున్న ప్రభుత్వ ఎస్జిటి ఉపాధ్యాయులు తప్పుడు దృవపత్రాలు సమర్పించి వారికి అనుకూలమైన పాఠశాలలు జిల్లా కేంద్రముకు డిప్యూటేషన్లు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం పిఆర్టియు తెలంగాణ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు శ్యాంబాబు డిఈఓ ఎ. ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈనెల 28న డీఈఓ కార్యాలయం నుండి డిప్యూటేషన్ ఆర్డర్ కాపీలు పొందారు. వివరాలలోకి వెళితే ఒక ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడుగా ఉన్న ఎస్‌జిటి ఉపాధ్యాయుడు వి. బుచ్చారెడ్డి బొల్లోని తండా దేవరకద్ర మండలం నుండి యుపిఎస్ మల్లెబోయిన్పల్లి జడ్చర్లకు డిప్యూ టేషన్ తీసుకున్నాడు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే బుచ్చారెడ్డి డిప్యూటే షన్ పై వెళ్లిన మల్లెబోయిన్పల్లి తన స్వగ్రామం. దోకూరు పాఠశాలలో విధు లు నిర్వహిస్తున్న ఎస్జీటీ కే విజయలక్ష్మి మహబూబ్నగర్ ఏనుగొండ పాఠశా లకు, ఏవాణిశ్రీ ఎస్జిటియుపిఎస్ ఖాజీపూర్ కోయిల కొండ మండలం నుండి ఏనుగొండ, ఆర్ అనురాధరెడ్డి మల్లాపూర్ కోయిలకొండ మండలం నుండి పిఎస్ కోయ నగర్ మహబూబ్నగర్ కు, జి సుగుణ ఎస్జీటీ పిఎస్ కన్మనూర్ ఎంపీ అడ్డాకల్ నుండి భూత్పూర్ బాలికల పాఠశాలకు, వి బుచ్చారెడ్డి ఎస్జీటీపీఎస్ బొల్లోని పల్లె తండా దేవరకద్ర మండలం నుండి యుపిఎస్ మల్లె బోయిన్పల్లి జడ్చర్లకు డిప్యూటేషన్లు పొందారు. డిప్యూటేషన్లు పొందిన ఐదుగురు తప్పుడు దృవపత్రాలను సమర్పించి డిప్యూటేషన్లు పొందారని డీఈఓకు ఫిర్యాదు చేశారు. డిఈఓ స్పందిస్తూ, తప్పుడు దృవపత్రాలు సమర్పిస్తే పునపరిశీలించి వారిపై చర్యలు తీసుకుంటామని తిరిగి యధావిధిగా వారి పాత పాఠశాలలకు పంపిస్తామని తెలిపారు. అసలు ఉపాధ్యాయులు డిప్యూటేషన్లను తీసుకోవాలి అంటే దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారు ఆసుపత్రిలో చికిత్స పొందిన బిల్స్ వివరాలు మరియు రియంబర్స్మెంట్ బిల్స్ డీఈఓకు సమర్పించాల్సి ఉంటుంది.

## జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్



**మహబూబ్‌నగర్ (వనపర్తి) సూర్యప్రతినిధి:** జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ మార్క్ ఫెడ్ అధికారిని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 10958 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంటసాగు చేయడం జరిగిందని, ఇప్పటికే మొక్కజొన్న హార్వెస్టింగ్ ప్రారంభమైనందున రైతులకు ఇబ్బందులు కాకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర ప్రకటించిందని, మద్దతు ధరకు ఏమాత్రం తగ్గకుండా రైతులు తమ పంటను లాభసాటిగా అమ్ముకోవాలని సూచించారు. జిల్లాలో సహకార సంఘాల ద్వారా చిట్యాల, గోపాల్పేట, చిన్నంబావి లలో ఒక్కొక్కటి చొప్పున (3) మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొక్కజొన్న తేమ 14 శాతానికి మించకుండ కొనుగోలు కేంద్రాలకు తీసుకురా వాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 10958 ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేయగా దాదాపు 2,73,800 క్వింటాళ్లు దిగుబడి అయి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అత్యధికంగా చిన్నంబావి మండలంలో 7492 ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేయడం జరిగిందన్నారు. పంట అమ్మడంలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే మార్క్ ఫెడ్ అధికారి చంద్రమౌళి కాంటాక్ట్ నెంబర్ 9989804756 కు సంప్రదించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మార్క్ ఫెడ్ అధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పొంగుతున్న వాగులతో రాకపోకలు బంద్

### అధ్వానంగా తయారైన తీగలపల్లి రిజర్వాయర్ పై గల రహదారి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన కనిపించని ఫలితం



**కోడేరు, సూర్యన్యూస్:** వర్షాలువస్తే కోడేరు మండలం జలదిగ్బంధంలో ఉంటుందని, అధికారులు తక్షణమే స్పందించి పసుపులబి కోడేరు మధ్య వాగు, బావాయిపల్లిబి తిరుమలాపురం మధ్య వాగు, కోడేరు బిసాతాపూర్ మధ్య ఖానాపురం సమీపంలో ఉన్న వాగు వీటన్నింటికీ తక్షణమే హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని అధికార పార్టీ నాయకులకు మరియు మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ అన్నారు. అదేవిధంగా తీగలపల్లి రిజర్వాయర్ కట్టమీద రోడ్డు నిర్మించమని ఎన్నో మార్లు అధికారుల దృష్టికి మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లామని ఆయన గుర్తు చేశారు. వెనకబడిన కోడేరు మండలానీ కి రహదారులు సక్రమంగా లేకపోవడంతో మరింత వెనక్కి నెట్టేస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై అధికారులు, ప్రజా ప్తినిధులు తక్షణమే స్పందించి వాగులపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించి తీగలపల్లి రిజర్వాయర్ పై ప్రధాన రహదారి పనులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అకాల వర్షాల బీభత్సం పంట నష్టంపై అధికారులు కార్యాచరణ

### - మండల వ్యవసాయ అధికారి కె. రమేష్



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఇటీవలి రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాల ప్రభావంతో మండలంలో పలు గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం సంభవించింది. వరి, పత్తి, పల్లీ పంటలు భారీగా దెబ్బతిన్నాయి. వర్షం తగ్గిన తరువాత పరిస్థితులను అంచనా వేసేందుకు వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల సంయుక్త బృందాలు పంట నష్టం అంచనా వెయ్యడానికి కార్యాచరణ రూపొందిస్తామని మండల వ్యవసాయ అధికారి కే రమేష్ తెలిపారు.గ్రామ పరిపాలన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంటల పరిస్థితులను నమోదు చేస్తామని అని తెలిపారు. రైతులు తమ పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. "నీరు ఎక్కువసేపు నిల్వ ఉండటం వలన వేర్లు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. దిగుబడి తగ్గిపోకుండా నీటి పారుదల సదుపాయాలు చేయాలి," అని అన్నారు.పంటలు పునరుద్ధరించుకునే దిశగా రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, మార్గదర్శకాలు అందించనున్నట్లు కూడా ఆయన తెలిపారు.

## మొంథా తుపాన్ ప్రభావంతో రైతులకు భారీ నష్టం

### - రైతులను ఆదుకోవాలని డిమాండ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు



**ఉప్పునూతల, సూర్య న్యూస్:** మొంథా తుపాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వలన ఉప్పునూతల మండలంలోని పలు గ్రామాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు తెలిపారు. వరి, పత్తి, పల్లీ పంటలు నీటమునిగిపోవడంతో రైతులు భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, పంట నష్టానికి తగిన పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఉప్పునుంతల ఎస్ఐ వెంకట్ రెడ్డి



**ఉప్పునూతల, సూర్య న్యూస్:** మొంథా తుపాన్ ప్రభావంతో వరుసగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ జి. వెంకట్ రెడ్డి సూచించారు. అత్యవసర పరిస్థితులు తప్ప ఎవరూ ఇళ్ల బయటకు రావద్దని, ముఖ్యంగా శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షితమైన ప్రభుత్వ భవనాలకు తరలిపోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ లేదా ఉప్పునూతల పోలీస్ స్టేషన్ నంబర్ 8712665496కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.

# అకాల వర్షాలకు-రైతన్నలకు అపార నష్టం

- **నేలకొరిగిన వరిపంట-నీరు నిల్వతో వేరుశనగకు తీవ్ర నష్టం**
- **నీట తడిచి ఆరబెట్టిన మొక్కజొన్నకు మొలకలు**
- **ప్రవహిస్తున్న వాగులు వంకలు- నిండుకుండలా చెరువులు**
- **పలు గ్రామాలకు రాకపోకలు బంద్ స్తంభించిన జనజీవనం**



లింగాల,సూర్య న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ఫలితంగా మొంతా తుఫాన్ కారణంగా గత రెండు రోజుల నుండి ముసురుతో కురుస్తున్న వర్షాల వల్ల నల్లమల అటవీ ప్రాంతంలోని లింగాల మండలంలోని వివిధ గ్రామాలు అతలాకుతలమవుతున్నాయి. అకాల వర్షాల వల్ల మండలంలో పలు ప్రాంతాల్లో పంటలకు గణనీయంగా నష్టం వాటిల్లడంతో రైతన్నలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కురుక్క పోయారు.ఎటు చూసినా వాగులు వంకలు ప్రవహిస్తు రోడ్లు దాటనివ్వకపోవడంతో గ్రామాల స్తంభించాయి. మండలంలోని వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తూ ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండను తలపిస్తూ పారుతున్నాయి. మునుపెన్నడు ఇంతటి భారీ వర్షాలు చూడలేదని రైతులు, పలువురు పేర్కొన్నారు. గ్రామాలు జలమయంగా మారగా వీధుల్లో వర్షపు నీరు పారి మధ్యలో వచ్చి వర్షపు నీరు చేరుతున్నది. డ్రైనేజీలు పూర్తిగా నిండిపోయి వర్షపు నీళ్లలో తాగునీటి కుళాయిల్లో కలిసిపోవడంతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. చేతికొచ్చిన వరి పంట నీట మునిగి నేలకొరిగి వందల ఎకరాలకు నష్టం వాటిల్లినట్లు వెంటనే రైతులకు సహాయం అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి తెలిపారు. అంబటిపల్లి శివారులో సాగు చేస్తున్న తన ఐదు ఎకరాల చేతికొచ్చిన వరి పంట పూర్తిగా నేలపై కిందికి పడిపోవడంతో తీవ్రంగా నష్టం వాటిలినట్టు రైతు పరమేష్ రెడ్డి వాపోయారు. వేరుశనగ పొలంలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో విత్తనాలు భూమిపై తేలాయని రైతులు తెలిపారు.వర్షాల వల్ల ఇప్పటికే పత్తి పంటకు నష్టం ఈ వర్షాల వల్ల అక్కడక్కడ ఉన్న ప్రతి పంట సైతం వర్షపు నీట తడిసి ముద్దయిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట కూడా తుఫాన్ కు దెబ్బతినగా ఆరబెట్టిన మొక్కజొన్న నీట మునిగి మొలకలు వచ్చాయని,రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్నలు వర్షానికి కొట్టుకుపోయినట్లు చెన్నంపల్లి ప్రాంత రైతులు తెలిపారు. క్యాంపు రాయవరం సమీపంలోని చీకటి చెరువు వాగులో 1 లక్ష 50 వేల విలువ కలిగిన జెర్సీ బర్రె కొట్టుకొని పోయిందని బాధిత రైతు గన్నోజు జగదాంబ తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా తమకు పూర్తిగా నిరాశ మిగిల్చిందని, ప్రకృతి విలయతాండవానికి బతికేది ఎట్లని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి ఎంపీడీవో ఎన్. కిషోర్ కుమార్

**కృష్ణ సూర్య న్యూస్ :** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంపీడీవో ఎన్. కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనంతరం మధ్యాహ్న భోజన అమలు తీరు, రిజిస్టర్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వంటగది పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించి, పోషకాలతో కూడిన ఆహార పదార్థాలతో భోజనాన్ని రూచిగా వండాలన్ని వంట నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులకు భోజనాన్ని స్వయంగా వడ్డించి, విద్యార్థులను భోజనం అమలు తీరు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం వారితో కలిసి ఎంపీడీవో భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు భద్రపరిచిన బియ్యం, ఆహర పదార్థాల నాణ్యతలను, స్టాక్, ఇష్యూ, టెస్ట్, రిజిస్టర్లతో పాటు ఫుడ్ సేఫ్టీ కమిటీ రిజిస్టర్, రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటగా స్కూల్ ను సందర్శించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీశేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శిరిష, సర్వీస్ పర్సన్ సోఫి,శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## భారీ వర్షలతో మునిగిన పంట పొలాలు

**రేవల్లి సూర్య న్యూస్ :** ముంత తుఫాన్ ప్రభావం వల్ల మండలంలో మంగళవారం రాత్రి నుండి అధికంగా వర్షాలు కురిసాయి. ఈ వర్షాలకు మండల పరిధిలో నీ పలుగ్రామాలలో వాగులు వంకలు పారాయి. ఈ వర్షాలకు ఆయా గ్రామాల కొంత మంది రైతుల కోత దశలో ఉన్న వరి పొలాల్లో వరీ పంట మొత్తం నెల పై అడ్డం పడిపోయినవి, అందులో నీరు భారీగా చేరి మొంపునకు గురై రైతులకు నష్టం వాటిల్లినట్టు, మినుములు పంటలు కూడా కొన్ని చోట్ల ముంపు బారిన పడినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వారికీ ప్రభుత్వం తరపున ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

### - మోంథా తుఫాన్ వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో అధికారులు ఉండాలి

**ఊర్కొండ, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు. తుఫాన్ నేపథ్యంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లపై, అలుగులపై పారుతున్న నీటి అంచనాను గుర్తించి రాకపోకలు నివారించుటకు బుధవారం మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఊర్కొండపేట నుండి నర్సంపల్లి వెళ్లే దారిలో, జకినాలపల్లి నుండి ఊర్కొండపేట, జకినాలపల్లి నుండి జిల్లెల్ల రోడ్లపై నీటి ప్రవాహన్ని పరిశీలించి జకినాలపల్లి నుండి జిల్లెల్ల వెళ్లే దారిలో రాకపోకలు జరుగకుండా రోడ్డుపై కంపచెట్లతో కంచె వేయించారు. అలాగే నర్సంపల్లి గ్రామ పరిధిలోని రేకులకుంట చెరువు కట్ట ఉపరితలం పై భాగం వరకు నీరు చేరినందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుటకు గ్రామస్తులతో పాటు ఇరిగేషన్ శాఖఅధికారులకు ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచుకొనుటకు తగు సూచనలు చేశారు. రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి రహదారిపై రాకపోకలు నివారించడం జరిగింది. రాచాలపల్లి, ఊర్కొండపేట గ్రామాల్లోకొన్ని ఇండ్లలోకి నీరు చేరడంతో నీటి తరలింపు చర్యలు పంచాయతీ కార్యదర్శుల ద్వారా చేపట్టడం జరిగిందని అన్నారు. వారిని బంధువుల ఇండ్లలో నివాసం ఉండున్నట్లు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చుటకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎవరైనా పంచాయతీ కార్యదర్శులు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, తుఫాన్ తగ్గేవరకు అందరు అప్రమత్తంగా ఉండున్నట్లు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పర్యటించిన వారిలో ఎసై కృష్ణదేవ్,వారి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఇబ్రహీం, ఇరిగేషన్ ఏఈ బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ శ్రీనివాస్



**మహమ్మదాబాద్ సూర్య న్యూస్ :** మహబూబ్‌నగర్: కురుమూర్తి జాతర సందర్భంగా జరిగిన ఉద్దాల ఊరేగింపు సమయంలో మారుమునుగాలా గ్రామం, గద్వాల్ జిల్లాకు చెందిన మహేష్ అనే వ్యక్తి చేతిలో ఉన్న రియల్‌మి మొబైల్ ఫోన్ కనిపించకుండా పోయింది. జాతరలో భారీ జనసమ్మర్దం ఉండటంతో మొబైల్ మారు మునుగాల గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సెల్ఫీ తీసుకుంటుండగా చేతిలో నుంచి సెల్ ఫోన్ జారిపోయింది.అక్కడ జనాలు ఎక్కువ ఉండడంతో ఎంత వెతికిన సెల్ ఫోన్ దొరక లేకపోయింది. జాతర సందర్భంగా అక్కడ బందబస్తు విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ జి శ్రీనివాసులు చేతికి సెల్ ఫోన్ దొరకడంతో, శోధన కష్టసాధ్యమైంది.ఈ నేపథ్యంలో కర్తవ్యనిష్ఠతో పనిచేసిన పోలీసు సిబ్బంది ఆ ఫోన్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సేకరించిన మొబైల్‌ను మహమ్మదాబాద్ మండలం గాదిర్యాల్ గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఏఆర్ పీసీ 552,వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం బాధితుడిని మహబూబ్‌నగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు పిలిపించి,మొబైల్‌ను అతని చేతుల మీదుగా సురక్షితంగా అందజేశారు. సాధారణ ప్రజల ఆస్తి భద్రత పట్ల పోలీసుల చూపుతున్న అప్రమత్తతకు బాధితుడు మహేష్ ధన్యవాదాలు తెలియజేశారు.జాతర ప్రాంతాల్లో పోలీసులు చేపడుతున్న సేవలను స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## మొంథాతో నీట మునిగిన పంటలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ మొంథా తుఫాన్ తీవ్ర రూపంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు నీట మునిగాయి. ముఖ్యంగా మండల వ్యాప్తంగా వరి పంట కోతకొచ్చిన దశలో,మొక్కజొన్న నూర్పిడి చేసి, ఆరబెట్టి మార్కెట్ కు తరలిస్తున్న తరుణంలో మొంథా తుఫాన్ తో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించడంతో పాటు వాగులు వంకల్లో, కొన్ని గ్రామాలలో రోడ్ల పైన నీరు ప్రవహిస్తుంది.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల 7వ విడత



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** బుధవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ పశు వైద్యశాలలో మండల పశువైద్య అధికారి డాక్టర్ డి. సాయి వరుణ్ ఆధ్వర్యంలో ఆవులు, ఎద్దులు, గేదెలకు గాలికుంటు (ఫుట్ అండ్ మౌత్ డిసీజ్) నివారణ టీకాల 7వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి వరుణ్ మాట్లాడుతూ, గాలికుంటు అనేది వైరల్ వ్యాధి. ఇది పశువుల నోటిలో, కాళ్ల వద్ద గాయాలు, పుడుచులు కలిగిస్తుంది. దీనివల్ల పశువులు ఆహారం తినలేకపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, నడవడంలో ఇబ్బంది పడడం వంటి సమస్యలు ఎదురవుతాయి అని వివరించారు. వ్యాధి నివారణకు సమయానుకూలంగా టీకాలు వేయించుకోవడం అత్యవసరమని రైతులకు సూచించారు. అలాగే, పశువుల మెడలు శుభ్రంగా ఉంచడం, నీరు మరియు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఇవ్వడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అడ్డుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, పశుగణన సహాయకుడు జంగం శివప్రసాద్, ఆఫీస్ సబ్‌ఆర్డినేట్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కల్వకుంట్ల కవిత పరామర్శ



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** అమెరికా పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన ఎండీ నిజాముద్దీన్ కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. జిల్లా కేంద్రానికి చెందిన 29 ఏళ్ల నిజాముద్దీన్ సెప్టెంబర్ నెలలో కాలిఫోర్నియా లో పోలీసులు కాల్పుల్లో మృతి చెందాడు. బుధవారం మహబూబ్ నగర్ లో నిజాముద్దీన్ తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులను కవిత పరామర్శించి ఓదార్చారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంను జయప్రదం చేద్దాం : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల సూర్య న్యూస్ :** జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31) ను పురస్కరించుకొని సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువత, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తో కలిసి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంను అక్టోబర్ 31వ తేదీ ఉదయం 8:00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమంలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు కోరారు.

## అకాల వర్షానికి 100 గొర్రెల మృత్యువాత



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని ఆలేరు శివారు ప్రాంతంలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి బుధవారం 100 గొర్రెలు మృతి పద్దాయి, పానగల్ మండలం జమ్మాపూర్ కి చెందిన గొర్రెల కాపర్లు మేపుల కోసం తమ గొర్రెలను తీసుకొని ఇక్కడికి వచ్చారు, మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు కురిసిన వర్షాల కారణంగా పొలాల వెంట గొర్రె కాపర్లు రాముడు బాలస్వామి బాల పేరు కురుమయ్య నాగేంద్రం లకు చెందిన 100 గొర్రెల వరకు మృతి బారిన పద్దాయి, పతి చేను దగ్గర పంటచెల్లో గొర్రెలు ఎక్కడంటే అక్కడే పడి చనిపోవడం విచారకరంగా మారింది, సంఘటనపై గొర్రె కాపర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు, ఉదయం నుంచి రాత్రి వరకు తిండి తిప్పలు లేకుండా చనిపోయిన గొర్రెలను చూస్తూ దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయారు, స్థానికుల సహకారంతో గొర్రెలను అడుగడుగునా తిరిగి పరిశీలించారు, కొన్ని రోజులుగా ఇక్కడ గొర్రె కాపర్లు వలస వచ్చి జీవనం చేస్తున్నారు, అధికారులు బాధితులను వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాధిత కుటుంబాన్ని తరలించిన పంచాయతీకార్యదర్శి ఉమాదేవి



తెలకపల్లి మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షాల కారణంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు చింత లలితకు ఎల్ 1 లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది, ఇల్లు నిర్మాణం బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయిన ఇప్పటివరకు ఎలాంటి బిల్లు రాలేదు, ప్రస్తుతం లబ్ధిదారు లలిత అద్దె ఇంటిలో ఉంటుంది, అద్దె ఇల్లు కూడా శిథిలావస్థలో ఉండగా విషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి ఉమాదేవి స్థానికులు ప్రమాదకరంగా మారిన అద్దె ఇల్లు ను పరిశీలించి వెంటనే బుధవారం బాధిత లలిత కుటుంబాన్ని మరో అద్దె ఇంటికి తరలించారు.

## 20 శాతం వరకు పత్తి కొనాలి అని పీఎంకు లేఖ సామాజిక సేవ కర్త



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో అధిక వర్షాలు కురవడం వలన పత్తి పంట పూర్తిగా నష్టపోయిందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా లేఖ వ్రాశాడు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన పత్తి తేమ శాతం 12 కంటే ఎక్కువ వస్తుంది తెలిపారు.వారం క్రితం ఎండపెట్టిన పత్తి కూడా స్లాట్ బుక్ చేసుకుని పత్తి మిల్లుల్లో అమ్ముదానికి పోతే వర్షాలు,చలి కారణంగా 8 నుండి 12 శాతం తేమ రావడం లేదు కావున సీసీఐ అధికారులు తేమ శాతం అధికంగా వచ్చిందని పత్తి మద్దతు ధరకు కొనడం లేదు అని తెలిపారు. 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తి వాహనాలు వాపాసు పంపుతున్నారు ఉత్తరంలో వ్రాశారు. ఈ సంవత్సరం పత్తి రైతులు అధిక వర్షాల కారణంగా చాలా చాలా నష్టపోయారు కావున 20 శాతం వరకు తేమ ఉన్న పత్తిని కూడా మద్దతు ధరకు కొనే విధంగా సీసీఐ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఉత్తరంలో పేర్కొన్నారు.ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి పత్తి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడిన గ్రామస్తులు.



**అచ్చంపేట సూర్య న్యూస్:** గత రాత్రి కురిసిన భారీ వర్షానికి చంద్రబాబు పొంగిపొర్లడంతో అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం రాయచేడ్ గ్రామానికి చెందిన గొడుగు వీరయ్య చంద్రబాబు ఉధృతికి కొట్టుకుపోవడం జరిగింది అక్కడే ఉన్న రైతులు గమనించి అతని సాయంతో బయటకి లాగారు. అతనితోపాటు ఉన్న పది బర్లు వాటి దూడలు వాగులో కొట్టుకుపోయాయి ప్రభుత్వం స్పందించి గొడుగు వీరయ్యను ఆదుకోవాలని మొత్తం 15 లక్షల ఆస్తి నష్టం జరిగిందని గ్రామస్తులు కోరారు.

## రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు కాలనీలను పరిశీలించిన కౌన్సిలర్లు



**అచ్చంపేట సూర్యన్యూస్:** మంగళవారం రాత్రి కురిసిన భారీగా కురిసిన భారీ వర్షానికి బుధవారం అచ్చంపేట పురపాలక సిబ్బందితో కలిసి పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్ రెడ్డి, కో- ఆప్షన్ ఖాదర్, రాములు, బిఎన్జీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, తదితరులు పట్టణంలోని పలు కాలనీలను పరిశీలించారు. వాటర్ సోర్సెస్ సరిగ్గా వెళ్లడానికి చేయిస్తున్న పురపాలక చైర్మన్ శ్రీనివాసులు అచ్చంపేట ప్రాంత ప్రజలందరూ కూడా అవసరమైతేనే ఇండ్ల నుండి బయటకు వెళ్లాలని భారీగా కురుస్తున్న వర్షాలకు ఇబ్బందిగా ఉంది కాబట్టి దయచేసి నాళాలు ఎక్కడైతే సరిగ్గా లేవు చూసి నడవాలని జాగ్రత్తలు పాటించాలని అచ్చంపేట టౌన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అచ్చంపేట డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్



**అచ్చంపేట సూర్య న్యూస్ :** తుఫాను కారణంగా గత 24 గంటల నుండి అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలోని కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆయా గ్రామాల్లో వాగులు, వంకలు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ తెలిపారు.అవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటికి వెళ్లవద్దని సూచించారు. పాత మట్టి ఇండ్లలో ఉండవద్దని వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. అచ్చంపేటకు ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులు వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని వరద ప్రవాహంలో వెళ్లేందుకు సాహసించవద్దని వాహనదారులకు, ప్రయాణికులకు సూచించారు. ప్రజల రక్షణార్థం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులందరూ అప్రమత్తంగా ఉన్నారని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకున్న తక్షణం పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై జగదీశ్వర్



**కోదేరు, సూర్య న్యూస్:** భారీ వర్షాల నేపథ్యంలో కోదేరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోదేరు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు ఉప్పొంగు తుండడం తో రైతులు ,ప్రజలు మరియు ప్రయాణికులు వాగులను దాటే ప్రయత్నం చేయకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు వంపులు తగ్గేవరకు రైతులు, ప్రయాణికులు తమ ప్రయాణాలను, పనులను వాయిదా వేసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు తగ్గేవరకు కూలిపోయే ప్రమాదం ఉన్న పాత ఇంట్లో నివసించే వాళ్ళు ఎవరైనా ఉంటే తక్షణమే అలాంటివారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
30 అక్టోబరు 2025

## హరీష్ రావు తండ్రికి శ్రద్ధాంజలి ఘటించిన జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి



**ధరూర్ సూర్య న్యూస్:** హైదరాబాద్ నగరం లో ఎమ్మెల్యే హరీష్ రావు నివాసం లో తన తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్య సమస్యతో మృతి చెందరు మృతి పట్ల ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన జోగుళాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి హరీష్ రావును కుటుంబ సభ్యులను పరమశించి, వారి తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడం బాధాకరం అని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నారు.వీరి వెంట ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మరియు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పెబ్బేరు నుంచి ముగ్గురు అయ్యప్ప స్వాములు మహా పాదయాత్ర



**పెబ్బేరు సూర్య న్యూస్ :** శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ముగ్గురు. స్వాములు అయ్యప్ప స్వామి దర్శనానికి పెబ్బేరు నుంచి శబరిమలై వరకు మహా పాదయాత్ర బయలుదేరారు. పెబ్బేరు నుంచి శబరిమలై కి 1000.కిలోమీటర్ల పాటు ఇరుముడితో గోనెల.అరవిందు, కన్య స్వామి.కార్తిక్, కత్తి స్వామి నాగరాజు. కత్తి స్వామి .ముగ్గురు స్వాములు బుధవారం శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని బయలుదేరారు. ఈ స్వాములు ప్రతిరోజూ 40 నుంచి 50 కిలోమీటర్లు నడుస్తూ 30 రోజుల్లో శబరిమలై చేరుకొని. పంబలో స్నానం ఆచరించి అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకుంటారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై హిమబిందు.




**శ్రీరంగాపురం సూర్య న్యూస్ :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హిమబిందు తెలియజేశారు. కూలిపోయే అవకాశం ఉన్న ఇళ్లల్లో ఎవరూ ఉండరాదు అని, కూలిపోయే అవకాశం ఉన్న గోడల కు దూరంగా ఉండాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న ఇళ్ల విషయంలో జాగ్రత్త గా ఉండాలని, స్కూళ్లకు సెలవు ఉన్నందున పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, పంటపొలాలకు వెళ్ళే రైతులు వ్యవసాయ సంబంధిత కరెంటు మోటార్లను తాకరాదని, విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. చేపలు పట్టేవారు చేపల వేటకు చెరువులకి, వాగులకు వెళ్ళరాదని, విద్యుత్ స్తంభాలకు, ట్రాన్స్ఫార్మర్ లకు దూరంగా ఉండాలి అని ఆమె అన్నారు. తాత్కాలికంగా నిర్మించిన వంతెనలపై బారి వాహనాలు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని వాహనదారులకు తెలియజేశారు.

## ఎడివెల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై ఆకస్మిక తనిఖీ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఎడివెల్లి ఎంపియుపిఎస్ పాఠశాలలో బుధవారం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎస్. యోగానంద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను సమీక్షించారు. తనిఖీలో భాగంగా బియ్యం నాణ్యత, వంట విధానం, కిచెన్ షెడ్ శుభ్రత, తాగునీటి సదుపాయాలు, పాత్రల పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు భోజనం సక్రమంగా తీసుకుంటున్నారా, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాలను కూడా ఆయన పరిశీలించారు. సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ, భవిష్యత్తులో మరింత నాణ్యతతో మధ్యాహ్న భోజనం అందజేయాలని అధికారులను ఆదేశించారు.

## మొంథా తుఫాన్ బీభత్సం - జలదిగ్బంధంలో ఉప్పునుంతల మండలం

### - 183.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
### - చంద్ర వాగులో కొట్టుకుపోయిన పాడి గేదలు





**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంతో ఉప్పునుంతల మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండల వ్యాప్తంగా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. చెరువులు, వాగులు ఉప్పొంగి రహదారులు మునిగిపోవడంతో పలు ప్రాంతాల్లో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉప్పునుంతల నుండి మర్రిపల్లి, సదగోడు, గట్టుకాడిపల్లి, తాడూర్, అచ్చంపేట, మామిళ్ళపల్లి, దాసర్లపల్లి, వెల్టూర్, మొల్గర, ఉల్పర, పెనిమిల్ల మార్గాలు నీటమునిగిపోవడంతో పూర్తిగా మూసుకుపోయాయి. దుందుభి నది ఉగ్రరూపం దాల్చి రహదారులను ముంచేసింది. ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసులు ప్రజలకు హెచ్చరికలు జారీచేసి, ఎవరూ నీటి ప్రవాహాల్లో దాటరాదని సూచించారు. రాయి చెడు గ్రామానికి చెందిన రైతు గొడుగు వీరయ్యకు చెందిన పశువులు వరదలో కొట్టుకుపోయి సుమారు రూ.15 లక్షల నష్టం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. అలాగే ఉప్పర్ పల్లి గ్రామానికి చెందిన ఓ రైతు బర్రె వరదలో కొట్టుకుపోతుండగా అదే గ్రామానికి చెందిన రైతు రాజేశ్వర్ రెడ్డి ప్రాణాపాయ స్థితిలో దాన్ని కాపాడినట్లు తెలిపారు. డిండి డ్యాం నీటి మట్టం పెరగడంతో శ్రీశైలం హైవేపై నీరు ప్రవహించి మధ్యాహ్నం తర్వాత రాకపోకలు నిలిచిపోయాయి. “గత 40 ఏళ్లలో ఇలాంటి భీకర వర్షం, వరదలు చూడలేదు,” అని గ్రామస్థులు పేర్కొన్నారు.జిల్లాలో అత్యధికంగా 183.2 మిల్లీమీటర్ల వర్షపాతం ఉప్పునుంతల మండలంలో నమోదైనదని అధికారులు వెల్లడించారు. ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం తరచుగా హెచ్చరికలు జారీ చేస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తోంది.



## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో హలో విద్యార్థి

### - చలో కలెక్టరేట్ ముట్టడి






**గద్వాల సూర్యన్యూస్:** బుధవారం బిఆర్ఎస్వీ రాష్ట్ర పిలుపు మేరకు బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో చేపట్టిన హలో విద్యార్థి-చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంను 500 పైగా విద్యార్థులతో గద్వాల కలెక్టరేట్ కార్యాలయంను ముట్టడి చేయడం జరిగింది. అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రైవేట్ కాలేజీలకు ఇంతవరకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం దుర్మార్గం. దీనివల్ల నేడు రాష్ట్రంలో ప్రైవేట్ కాలేజీలు మూతపడడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారే పరిస్థితి ఉంది అని అన్నారు. విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు ఇస్తానని మోసంచేశారని, విద్యారంగానికి 15% బడ్జెట్ కేటాయిస్తానీ చెప్పి ఇవ్వలేదని, 18 ఏళ్లకు పైబడిన చదువుకుంటున్న విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తానని, నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తానని, సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. నేడు రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల యజమాన్యాలు కాలేజీలను మూత చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి నోటీస్ ఇవ్వడం రేవంత్ రెడ్డి సర్కార్కు సిగ్గుచేటు అని అన్నారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి. విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు. ఒక వైపు గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తు మరొ వైపు ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ ఇవ్వక దాదాపు 22 నెలలు డిగ్రీ పూర్తి అయినా విద్యార్థులు పై చదులకు పోవడానికి టీ సీ లు ఇయ్యకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం చేస్తున్నారని, 22 నెలలు నుంచి విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి. విదేశీ విద్యను అభ్యసిస్తునటువంటి అంబేద్కర్ స్కాలర్ షిప్ ఎస్సీ ఎస్టీ బీసీ జ్యోతిరావు పూలే స్కాలర్ షిప్, మైనారిటీ సీఎం విద్యార్థులకి గత మూడు సంవత్సరల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులను మోసం చేసిన దుర్మార్గమైన ప్రభుత్వం. వారు ఎవరైతే పది పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే 15000, డిగ్రీ పాస్ అయితే 25000, పిజి పాస్ అయితే లక్ష రూపాయలు, పీహెచ్డీ ఏం ఫీల్ పాస్ అయితే 5 లక్షలు ఇస్తా అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ నిండా ముంచిందని, దేశంలో అత్యధికంగా క్రిమినల్ కేసులు రేవంత్ రెడ్డి మన రాష్టానికి హెూం శాఖ మంత్రిగా కొనసాగడం దురదృష్టకరమైన అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 15 లక్షల విద్యార్థులకు 8000 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్లో పెట్టడం సిగ్గుచేటు. బడుగు బలహీన వర్గాలు చదువుకునే విద్యార్థుల పైన రేవంత్ రెడ్డి సర్కారు కక్ష సాధించడం దుర్మార్గమని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంనకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, పార్టీ జిల్లా నాయకులు గంజిపేట రాజు, మైనారిటీ రాష్ట్ర నాయకులు అతికూర్ రహమాన్,అలంపూర్ నియోజకవర్గం నాయకురాలు ప్రేమలత, కొండాపురం కృష్ణ రెడ్డి హాజరయ్యారు మరియు బిఆర్ఎస్వి నాయకులు రంగస్వామి, కిరణ్, మల్దకల్, సాయన్న, పైపాడు రాజు,బసీర్, వి. రాజు, వీరేష్, ఆఫ్రిద్, రహీమ్, భువన మరియు విద్యార్థులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్షం పడిందా రాకపోకలు బందు, ఈ నిర్లక్ష్యం ఎవరిది

### - బీజేపీ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ అజేయ్ గౌడ్



**రేవల్లి సూర్య న్యూస్ :** ముంత తుఫాన్ ప్రభావం తో మండలలో భారీగా వర్షాలు కురిసి వాగులలో నీటి ప్రభావం ఎక్కువై మండలానికి పూర్తిగా రాక పోకలు నిలిచి పోయిన సందర్భంగా మండలానికి చెందిన బీజేపీ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ అజేయ్ గౌడ్ మండల అధికారులను పత్రిక పరంగా ప్రశ్నించారు. మంగళవారం కురిసిన భారీ వర్షాలకు రేవల్లి మండలానికి రహదారి సంబంధం పూర్తిగా నిలిచిపోయాయని, గత ప్రభుత్వం అయం లో పక్క జిల్లా కేంద్రం నాగర్ కర్నూల్ నుండి వనపర్తి జిల్లా కేంద్రానికి మండలం నుండి నూతన రహదారి నిర్మాణం చేశారు. కానీ వర్షం నీరు వెళ్లే చోట్ల నిర్మాణలు సరిగా చేయకపోవడం వల్ల వాహన దారులు చాలా ఇబ్బంది గురవుతున్నారని.నాగపూర్ గ్రామ శివారులో బిక్కు బావి దగ్గర సదరు రహదారి కాంట్రాక్టర్ ఇంతకు ముందు ఉన్న కాజవే దగ్గర కాకుండా నాలుగు సంవత్సరాల నుండి పరిశీలించి ఇటీవలే మూడు చోట్ల నీరు వేళ్ళు టకు గుణలు వేసి నారు, కానీ అవి సరైన చోట లేక, వాటి నిర్మాణం కూడా నాసిరకం గా ఉండటంతో నీరు మొత్తం రోడ్డు పై నుంచి ఎక్కి పోర్లి రహదారి నుండి వెళ్లే వాహదరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటు జిల్లా కేంద్రం వెళ్లాలంటే మొత్తం ఎదుల రెసర్వాయర్ పరిధిలో మూడు సంవత్సరాల క్రితం వేసిన మట్టి కట్ట పై మొత్తం నీటి గుంతలే ఉన్నాయన్నారు.ఆపద సమయంలో ఎవరన్నా ఆసుపత్రి లకు పోవాలన్న కష్టంగా ఉందని, నాగపూర్ నుండి రేవల్లి కి వెళ్లే రహదారి లో ఎప్పుడు నీరు ప్రవహించి పాడైపోవడం తో గత 15 రోజుల నుండి వనపర్తి కి వెళ్లే బస్సు లు నాగపూర్ నుండి రాకుండా బిక్కు బావి నుంచి రేవల్లి కి వెళ్తున్నాయి అని,నాగపూర్ గ్రామస్తలకు మండల కేంద్రానికి, జిల్లా కేంద్రం వనపర్తి కి,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. నాగర్ కర్నూల్ చదువుకొనే విద్యార్థులు సాయంత్రం సమయంలో బిక్కుబవి దగ్గర బస్సు దిగి చీకట్లో ఇంటికి రావడానికి చాలా కష్టపడుతున్నారనీ చెప్పారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి రాకపోకలు అనుగుణంగా రహదారులు ఏర్పాటు చేయాలని అజేయ్ గౌడ్ అన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్



**లింగాల,సూర్య న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా ఏర్పడిన మొంథే తుఫాన్ వల్ల ముసురుతో కూడిన భారీ వర్షాల నేపథ్యంలో మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్త చర్యలని తీసుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వర్ గౌడ్ సూచించారు. బుధవారం మండలం లోని వివిధ గ్రామాలకు వెళ్లే మార్గమధ్యంలో గల వాగుల వద్ద పోలీస్ పాహరాను ఉంచి ప్రజలు వాగు దాటకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నుండి ముసురుతో కురుస్తున్న భారీ వర్షానికి, అదేవిధంగా రాబోయే రెండు రోజులపాటు భారీ వర్షాలు నమోదయ్యే అవకాశాలున్న దృష్ట్యా వాగులు, చెక్ డ్యామ్, కాల్వల వద్ద బార్కెట్లు వేసి రాకపోకలను నిలిపివేస్తూ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలువలు, చెరువుల ప్రాంతాల్లో పశు వులను మేపడానికి ఎవరు వెళ్ళవద్దని సూచించారు. సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు పోలీస్ లకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కు గానీ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712665495 కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చి సహాయం పొందాలని కోరారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**కోడేరు, సూర్య న్యూస్:** మండలంలోని రాజాపూర్, నాగులపల్లి, నాగులపల్లి తండా, కోడేరు, కొండ్రావుపల్లి, ఎత్తం, పసుపుల తదితర గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు ఆదేశానుసారం బుధవారం కాంగ్రెస్ నాయకులు కోడేరు మండల తహసిల్దార్ విజయ్ కుమార్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పసుపుల మల్లయ్య, జగదీశ్వర్ రావు, పోదేండ్ల సురేష్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, మేస్త్రి కురుమయ్య, చామంతి రాజు, బాల పీరు, తిరుపతయ్య, శివ, కొండ్రావ్ పల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నవాబుపేట్ సూర్యన్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ మొంథా తుఫాన్ ప్రభావంతో గతమూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎవ్వరు చెరువులు,కుంటల దగ్గరికి వెళ్ళరాదని, పిల్లలను, వృద్ధులను, ఇతర కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉండేలా చూడాలని,పాత భవనాలు,చెట్లు,విద్యుత్ స్తంభాల దగ్గర ఉండరాదని ఆయన అన్నారు.

## తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని

### - పి వెంకటేష్ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు



**దన్వాడ సూర్య న్యూస్:** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని పి వెంకటేష్ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ధన్వాడ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ముందు ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య కోసం ఉద్యమం చేసినప్పుడు వారి ఉద్యమాన్ని విరమింప చేసే సమయంలో ప్రభుత్వానికి సంబంధించిన పెద్దలు సమ్మె కాలం వేతనం తో పాటు నాన్ ఫైనాన్షియల్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కానీ ఇప్పటివరకు కనీసం సమ్మె కాలం వేతనం కూడా ఇవ్వలేదని ఆయన వాపోయారు ఇప్పటికైనా సమ్మె కాలం వేతనం చెల్లించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నీరటి రాఘవేందర్ నాయుడు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, నాయకులు కుమ్మరి వెంకట్రాములు , శ్యాం ప్రసాద్, రాజేశ్వరి, గోవిందమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనివి

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనివని, వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొ న్నారు.అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో నక్సల్స్ కాల్పుల్లో వీర మరణం పొందారు వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అండగా ఉంటారని ఎస్పీ తెలిపారు. పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను ఈరోజు హైదరా బాద్ చిక్కడపల్లి లో నివసి స్తున్న అమరుడైన రాజారెడ్డి కుటుంబ సభ్యులను నారాయణపేట జిల్లా నుండి ప్రత్యేకంగా కానిస్టేబుల్ ను పంపించారు. వారు కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీసులు ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజా రక్షణలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న పోలీసుల కృషి అభినందనీయమైనది. దేశవ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరిం చుకుంటూ ప్రతి సంవత్సరం ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. వారి త్యాగాల నుండి స్ఫూర్తి పొంది ప్రజలకు మరింత సమీపంగా ఉండి, సత్వర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి, అమరుడైన రాజారెడ్డి భార్య భాగ్యమ్మ, కుమారుడు అమర్నాథ్ రెడ్డి ఉన్నారు.

## ఈత వనాల ధ్వంసం దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం డిమాండ్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన ఈత వనాల ధ్వంసం ఘటనపై గౌడ సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనలో గుర్తు తెలియని దుండగులు సుమారు 45 లొట్లను, చెట్లను ధ్వంసం చేయడంతో గీత కార్మికులు తీవ్ర సంక్షోభంలోకి వెళ్లినట్లు గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గీత కార్మికులు తమ జీవనాధారం కోసం ఎంతో శ్రమించి పెంచుకున్న ఈత వనాలను ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య, అని ఆయన పేర్కొన్నారు. అసలే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న కార్మికులకు ఇది మరింత నష్టం. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లుగా ఈ చర్య వారి జీవనాన్ని కుదిపేసింది, అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎక్సైజ్ శాఖ తక్షణమే స్పందించి, బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గీత కార్మికులకు నష్టం కలిగించిన వారెవరైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కార్మికులను సంఘటితం చేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేయాల్సి వస్తుంది, అని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనపై స్థానికులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, సంబంధిత శాఖల స్పందనపై ఉత్కంఠ నెలకొంది.

## రోడ్ల పైన ఎక్కడ చూసినా కుక్కలే.. భయందోళనలో ప్రజలు



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ గ్రామం ప్రస్తుతం భయాందోళనల పుట్టగా మారింది. ఒకవైపు రాత్రింబగళ్లు తిరిగే కుక్కల గుంపులు. వీటి మధ్య ఇరుక్కుపోయిన ప్రజల జీవితం కష్ట సాధ్యమైపోయింది. రోజురోజుకూ పెరిగిపోతున్న కుక్కల సంఖ్య రోడ్లపై గుంపులుగా తిరుగుతూ చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులు చేస్తు న్నాయి. గత కొద్ది రోజులుగా జరిగిన ఘటనల్లో పలువురు గాయపడి, కుక్కల కాట్లతో ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నారు. ఉదయం బయటకు వెళ్లడానికే భయంగా ఉంది! అని గ్రామస్థులు ఆర్తనాదం చేస్తున్నారు. ఆహారం కోసం ఇళ్లలోకి చొరబ డుతున్నాయి. మహిళలు, పిల్లలపై దాడులు చేస్తూ ఇంట్లో వస్తువులు ధ్వంసం చేస్తున్నాయి. మొత్తం గ్రామమే జంతువుల ఆధీనంలో ఉన్నట్టుంది అంటూ గ్రామ ప్రజలు తీవ్ర ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎప్పుడు స్పందిస్తారు. ధన్వాడ మండలం తో పాటు మండలంలో పలు గ్రామాలలో కూడా ఈ సమస్య తీవ్రంగా మారింది. కుక్కల నియంత్రణ చర్యలు వెంటనే ప్రారంభించి, కుక్కలను అరణ్య ప్రాంతాలకు తరలించాలి! గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలి! అని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. ఇప్పటి కైనా తక్షణ చర్యలు తీసుకోకపోతే, రోడ్లపై నడవడమే భయంకరమవు తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత కోసం సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో గా విజయలక్ష్మి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఇంతకుముందు ఆమె కృష్ణ మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడి ఎంపీడీవో ధనుంజయ గౌడ్ మహబూబ్ నగర్ జిల్లా కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు అనంతరం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.మండల ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో కోరారు.అనంతరం పంచాయతీ కార్యదర్శిలు కార్యాలయం సిబ్బంది నూతన ఎంపీడీవోను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### - జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు ఏ కాంత్ కుమార్



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మత్స్యకారుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు ఏ కాంత్ కుమార్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలోని కొత్త చెరువు, నాగమ్మ చెరువు, ఎలుక చెరువులో మొత్తం 1,60,000 చేప పిల్లలను వదిలారు. మండలంలోని ఆయా గ్రామాల చెరువులలో ఆశన్ పల్లి చెరువుకు - 48,000 చాకలివాని పల్లి చెరువుకు - 36,000 మల్ రెడ్డి పల్లి చెరువుకు - 67,500 పిడ్డెంపల్లి చెరువుకు -30,000 చొప్పున చేప పిల్లలను వదిలారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరఫ్ నాగరాజ్ ,దామరగిద్ద మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈద్దప్ప ,ఎంపీడీవో సాయిలక్ష్మి, తహశీల్దార్ తిరుపతయ్య, మండల ముదిరాజ్ సంఘం నాయకులు హనుమంతు ,వడ్ల నర్సిములు ,నీల్లి వెంకట్రాములు ,పోలీస్ వెంకటప్ప ,ఊదరి నర్సిములు ,చాపలి శీను ,గడ్డమిది నారాయణ ,రేనివాట్ల రెనివట్ల వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరే పోస్ట్ మాస్టర్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలి



**ధన్వాడ సూర్య న్యూస్:** ధన్వాడమండలం యంనోనిపల్లి గ్రామంలో వృద్ధాప్య, వితంతు,వికలాంగుల పెన్షన్ లబ్దిదారులకు ఇద్దరు పోస్ట్ మ్యాన్ లా ద్వారా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది. ఇద్దరి ద్వారా పంపిణీ చేయడం వల్ల లబ్దిదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈయన ఒక రోజు ఆయన ఒక రోజు రావడం ద్వారా ప్రజలు పెన్షన్ కోసం వేచిచూడాలి. అలాగే మంచాల పైన ఉన్న వారికి కూడా వీళ్ళు ఇవ్వడం లేదు గ్రామ పంచాయితీ దగ్గరకే వచ్చి తీసుకోవాలని చెబుతున్నారు.లబ్దిదారుల కుటుంబ సభ్యులు ఆటోలల్లో తీసుకొని వెళ్లి ఇప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున గ్రామ ప్రజల తరుపున ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్, ఎంపీడీఓ ని వేడుకుంటున్నాము వెంటనే ఒక్కరే పోస్టుమాస్టర్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలని ఈ రోజు పంచాయతీ కార్యదర్శి బాలస్వామి కి వినతిపత్రం అందించారు. ఇట్టి కార్యక్రమం లో కావాలి సచిన్, బోయ నర్సిములు, కుర్మయ్య, హన్మంతు, శ్రీరాములు, బోయ కుర్మయ్య పాల్గొన్నారు.

## ఊట్కూర్ లో రైతులకు సైబర్ అవగాహన



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని విజయ పత్తి మిల్లు వద్ద బుధవారం రైతులకు సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కౌన్సిలర్ ఎస్.కే. చాంద్ సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించగా, స్థానిక రైతులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చాంద్ సుల్తానా మాట్లాడుతూ, ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులు, ఫోన్ కాల్స్, బ్యాంక్ వివరాలు అడిగే సందేశాలు నమ్మకూడదు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్దిదారులైన రైతులు తమ బ్యాంక్ ఖాతా వివరాలను ఎవరికీ చెప్పకూడదని తెలిపారు. పోలీసు సిబ్బంది మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ అవగాహన అత్యంత అవసరం. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలి అని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వానలకు కుప్పకూలిన ఇల్లు ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ మండలం బుక్కాపురం గ్రామం నందు కురుస్తున్న వర్షాలకు చిన్న మద్దిలేటి ఇల్లు పడిపోవడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు గొంగోల్లా ఈశ్వర్ మాట్లాడుతూ...ప్రభుత్వం వెంటనే స్పందించి వీరికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం నందు మండల అధ్యక్షుడు మధు జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక సహాయకుల సమస్యలు పరిష్కరించాలి

### - ప్రతి నెల 2న వేతనాలు చెల్లించాలి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లాలోని సాంకేతిక సహాయకుల సమస్యలపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చిన్న ఓబులేష్ కి నాగర్ కర్నూల్ జిల్లా సాంకేతిక సహాయకులు బుధ వారం వినతి పత్రం సమర్పించారు. సాంకేతిక సహాయకులకు పని భారము ఎక్కువగా ఉందని అందువలన మండలాల కనుగుణంగా సాంకేతిక సహాయకుల సంఖ్యను పెంచే విధంగా చూడాలని,పనులకు సంబంధించిన రికార్డులను ఏ గ్రామ పంచాయతీకి సంబంధించినవి ఆ గ్రామపంచాయతీ చూసే విధంగా చూడాలని, సాంకేతికపరంగా చేయవలసిన పనులు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరికి ల్యాప్ టాప్ లు వచ్చే విధంగా చూడాలని, సాంకేతిక అంశాలు మరియు సోషల్ ఆడిట్ కు సంబంధించి వర్క్ షాప్ నిర్వహించాలని మొదలైన సమస్యలపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి వినతి పత్రం సమర్పించారు.ప్రతి నెల2 తారీకు లోపల జీతాలు వచ్చే విధంగా చూడాలని కోరడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు బాలయ్య, రాజేష్,శ్రీనివాస్, మహేందర్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న కులవృత్తిని కాపాడుకుందాం

### - నాబార్డ్ డిడిఎం షణ్ముఖ చారి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** గాజులపేట సమీపంలోని మొల్లమాంబ పోటరీ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ లో బుధవారం అనువల్ జనరల్ బాడీ మీటింగ్ లో నాబార్డ్ డిడిఎం షణ్ముఖ చారి మాట్లాడుతూ ,అధునాతన మట్టి పాత్రల తయారీ ద్వారా కుమ్మరుల జీవనోపాధి మెరుగుపడడమే కాకుండా మట్టి కుండలు వాడడం వలన మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందనీ అదేవిధంగా పర్యావరణాన్ని కాపాడిన వారమావుతామని అన్నారు.నాబార్డ్ వారు అందించే ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకొని కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అంతరించిపోతున్న కులవృత్తులను కాపాడుకోవాలని అన్నారు. అలీఫ్ ప్రొజెక్ట్ డైరెక్టర్ అజయ్ బాబు మాట్లాడుతూ ,ప్రతి ఏటా ఏజీఎం మీటింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని ఇక్కడ మీరు ఉత్పత్తి చేసే మట్టి పాత్రలను మార్కెటింగ్ చేసే బాధ్యత అలీఫ్ ఆర్గనైజేషన్ తీసుకుంటుందని, అధునాతన మట్టి పాత్రల శిక్షణకు ఒక ట్రైనర్ ని అపాయింట్ చేస్తామని అజయ్ అన్నారు. అలీఫ్ ఆర్గనైజేషన్ అడ్వైజర్ నాగమణి మాట్లాడుతూ ,మహిళలకు మట్టి కుండలపై డిజైన్ వేసే శిక్షణ అలీఫ్ సంస్థ నుండి ఏర్పాటు చేస్తామని చెప్పారు. కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ ,అంతరించిపోతున్న కుమ్మర కులవృత్తి కుమ్మరుల జీవనోపాధి మెరుగుపడే దిశగా దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అలీఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ రమాదేవి, ప్రొజెక్ట్ డైరెక్టర్ అజయ్ బాబుతో అనేక దఫాలుగా చర్చలు జరిపి నాబార్డ్ వారి ఆర్థిక సహకారం 74 లక్షల నిధులతో అధునాతన మట్టి పాత్రల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడమైనదని ఈ మట్టి పాత్రల తయారీ కేంద్రం లో ఆరు మండలాల కుమ్మర కులవృత్తిపై ఆధారపడిన కుటుంబాలను సభ్యులుగా చేర్చి ఏర్పాటు చేయడమైనదని ఈ క్లస్టర్ గాజులపేట్ నుండి మహబూబ్ నగర్ వచ్చే దారిలో ఉంటుంది ఈ క్లస్టర్ నందు ఈరోజు ఏ జి ఎం మీటింగ్ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం గౌరవ అధ్యక్షులు వి.రామచంద్రయ్య, నియోజకవర్గ అధ్యక్షులు నాగప్ప, కంపెనీ చైర్మన్ కె రామచంద్రయ్య, డైరెక్టర్లు సిసి కుంట మండల్ నారాయణ, దేవరకద్ర మండల్ దశరథ, అడ్డాకల్ మండల్ రాము, నరసింహ గాజులపేట మల్లేష్ , అడ్వైజర్ గాజులపేట రామచంద్రయ్య, బాలచందర్ కంపెనీలో సభ్యత్వం పొందిన అన్ని మండలాల వృత్తిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి.

### - టిపిసిసి సోషల్ మీడియా మహబూబ్ నగర్ జిల్లా కోఆర్డినేటర్ ఏర్పుల నాగరాజు.



**మహబూబ్ నగర్ ,సూర్య న్యూస్:** తెలంగాణ భవిష్యత్తు రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైసింగ్ 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేషాలు స్పందన లభిస్తుంది అని టిపిసిసి సోషల్ మీడియా మహబూబ్ నగర్ జిల్లా కోఆర్డినేటర్ ఏర్పుల నాగరాజు తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారని అందజేశారు తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 100 వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సూచనలు సలహాలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 2047 రైసింగ్ సిటిజన్ సర్వేను చేపట్టింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ సర్వే నవంబర్ 1 తేదీ వరకు ముగిస్తుంది.కనుక ప్రతి ఒక్క సిటిజన్ సర్వే ను ఉపయోగించుకుని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సర్వే అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఈ వెబ్సైట్ https://telanganarising2047.org ద్వారా అందించాల్సిందిగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

### - భారీ వర్షానికి నీట మునిగిన ప్రభుత్వ కార్యాలయాలు



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలో రెండు రోజులుగా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. చెరువులు కుంటలు వాగులు ఉప్పొంగి రహదారులుమునిగిపోవడంతో పలు ప్రాంతాల్లో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వరి పత్తి మొక్కజొన్న పంటలు నీట మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్ తహసిల్దార్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ ఈజీఎస్ మహిళా సమాఖ్య కార్యాలయాలు పూర్తిగా జలమయమయ్యాయి. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే బుధవారం మండలంలో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.మండల కేంద్రంలో పూర్తిగా జలమయమైన ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి వరద ఉధృతిని పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మండల కాంప్లెక్స్ భవనాల నిర్మాణాల ఏర్పాటుకు త్వరలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకొని అధికారులు అప్రమత్తంగా ఉండాలని పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో బ్రహ్మచారి నాయకులు పాల్గొన్నారు.

## ప్రియాంక మరణం పై పోలీసుల నిర్లక్ష్య వైఖరి వీడి మిగితా నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి

### - ప్రజా సంఘాల నాయకులు మరియు పార్టీల ప్రతినిధుల నాయకులు డిమాండ్



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల నాయకులు పార్టీల ప్రతినిధులు ప్రియాంక మరణానికి కారణమైన మిగతా నిందితులను వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలో ఖమ్మం జిల్లా కు చెందిన (ఈ నెల మూడవ తారీఖున )ప్రియాంక మరణం పైన అనేక అనుమానాలు ఉన్నయి అని వాటి పైన దర్యాప్తు జరిపి నిందితులు ను వెంటనే రిమాండ్ చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది, కోలేటి ప్రియాంక చనిపోయి నేటికి నెల రోజులు అవుతున్న నిందితులని ఇంకా అరెస్ట్ చెయ్యకపోవడం చాలా అన్యాయం అని అన్నారు, ప్రియాంక మరణానికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి నిందుతులను జైలుకు పంపి ప్రియాంక తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, పోలీస్లు మొండి వైఖరి వీడి నిందుతులను వెంటనే అరెస్టు చేయాలి, ఒకవేళ అరెస్ట్ చెయ్యకపోతే జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారాకోలు, చెప్పడతామని హెచ్చరించారు.

## సీడ్ పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్, బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ నాయకులు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లో నేడు జిల్లా లో సీడ్ పత్తి రైతులు భారీ వర్షాల కారణం గా సరైన పంటలు దిగుబడి రాక సీడ్ ఆర్గనైజర్లు పెట్టుబడి పైసలు ఇవ్వక పోవడం తో బయట అప్పులు తెచ్చుకొని పెట్టుబడి పెట్టుకొన్నారు, అలాగే ఈసారి కూలీల రేట్లు కూడా చాలా దారుణం గా పెరిగి పోవడం తో రైతులు అప్పుల పాలు అయ్యారు. దీనికీ తోడు ఆర్గనైజర్లు ప్యాకెట్ (పూత,పూత) కు ఈ సారి 450 మాత్రమే ఇస్తామని కంపెనీ వారు చెపుతున్నారని, చావు కబురు చల్లా గా చెపుతున్నారు ఇలా అయితే రైతు కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుంది కాబట్టి ఈ సారి కూడా గత సంవత్సరం మాదిరిగానే ప్యాకెట్ కు 550 రూపాయలు ఇచ్చే విదంగా తగు చర్యలు తీసుకొని, మరియు రైతుల కు ఇవ్వాల్సిన పంటల పైసలు ఎప్పటి లాగానే జులై నెల లో ఇచ్చే లా ఆదేశాలు ఇచ్చి రైతుల కు న్యాయం చెయ్యాలని,రైతులతో కలిసి వినతిపత్రానందించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఐజ రాజు మాదిగ , బిఆర్ఎస్పి నాయకులు కుర్వ పల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బలిగేరి ఏసన్న మాదిగ, కాంగ్రెస్ నాయకులు బింగిదొడ్డి నాగేష్, చిన్న యాదవ్, మేడికొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మండల బీజేపీ అధ్యక్షులు గూడూరు నాగప్ప మృతి



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బిజెపి అధ్యక్షులు గూడూరు నాగప్ప బుధవారం మృతి చెందారు. నాగప్ప పట్ల ఎంపీ డీకే అరుణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. విషయం తెలిసిన వెంటనే నాగప్ప కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించి ఓదార్చారు. గూడూరు నాగప్ప మృతి చాలా బాధాకరం అని, గద్వాల్లో బీజేపీ పార్టీ ఒక మంచి వ్యక్తిని కోల్పోయిందని, నాగప్ప పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు డీకే అరుణ తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చేనేత కార్మికులకు అవగాహన సదస్సు



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో చేనేత సహకార సంఘం లో బుధవారం రోజు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు చేనేత సహకార సంఘం రాజోలి అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సైంటిస్ట్ దీపక్ మరియు అశోక్ లు ముఖ్య అతిథులుగా హాజరై చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం చేనేత కు సంబంధించిన పరికరాలు యంత్రాలు 75 శాతం రాయితీ కింద ఇస్తుందని తెలియజేశారు కేంద్ర ప్రభుత్వ వాటా 50 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా 25% మిగిలిన 25% లబ్ధిదారు భరించవలసి ఉంటుందని తెలియజేశారు ఈ పరికరాలు యంత్రాలు ఆసక్తి ఉండి కావాల్సినవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాజోలి చేనేత కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

## మేతకోసం వెళ్లిన 12 గొర్రెలు మృతి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** మేత కోసం వెళ్లిన గొర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో పడి మృతి చెందిన విషాద ఘటన నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల పరిధిలోని గోవిందాయిపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన బాల జంగయ్య సుమారు 30 గొర్రెలను మేపడానికి కాలువ వద్దకు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి వాగు ఉధృతి కి కొట్టుకుపోయాయి. దీంతో గొర్రెల కాపరి కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇందులో 12 గొర్రెలు మృతి చెందగా.. మరో 8 గొర్రెలు కాలువలో పడి కొట్టుకుపోయాయని గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మల్దకల్ తిమ్మప్ప స్వామి ఆలయంలో టెంకాయల వేలం పాట:



**మల్దకల్ సూర్య న్యూస్:** నడిగడ్డలో భక్తుల కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 2025- 26 కు సంబంధించిన టెంకాయల వేలం, తలనీలాల వేలం దేవస్థానంలో బుధవారం నిర్వహించారు. ఆలయ ఈవో, సత్య చంద్రారెడ్డి, బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయ ఈవో రామన్ గౌడ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రెండు గంటలకు వేలంపాట నిర్వహించారు. మొదట టెంకాయ విక్రయానికి వేలంపాట నిర్వహించగా ఏడుగురు పోటాపోటీగా పాట పాడారు. అందులో టెంకాయల వేలం ఒక సంవత్సరానికి గాను మల్దకల్ కు చెందిన ఉప్పరి నరసింహులు తండ్రి అశోక్ రూ .22,59,000 లకు దక్కించుకున్నారు. గత ఏడాది రూ .22,11,111 కాగా రూ. 47, 889 ఆదాయం లభించినట్లు తెలిపారు. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా తలనీలాలు వేలంలో మహబూబ్ నగర్ కు చెందిన రామన్ గౌడ్ రూ. 3,17,499 కు దక్కించుకోగా గత ఏడాది రూ. 3,05,000 పోగా ఈసారి 12,499 ఆదాయం లభించింది అని ఈవో సత్యా చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, దేవాలయ సిబ్బంది వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి, సీసీ రోడ్ల మంజూరు కొరకు నిధులు కేటాయించండి.



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధి గల ఎస్సి శ్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి, సీసీ రోడ్ల మంజూరు కొరకు నిధులు కేటాయించాలని ఎస్సి మాదిగ సోదరులు అందరు కలిసి అలంపూర్ మాజీ శాసనసభ్యుడు ఏఐసీసీ కార్యదర్శి, ఛత్తీస్గఢ్ ఇంచార్జి ఎస్ ఏ సంపత్ కుమార్ కి శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ వడ్డేపల్లి దేవేంద్ర, అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ నవాజ్, కాంగ్రెస్ నాయకుడు రామాచారి ఎస్సి నాయకులు దావీదు, సులోమ్, మేష, మెరనా, తిమ్మప్ప, జయరాజు,గోవిందు, చిరంజీవి, సుదర్శనం, మల్లకల్, రంగస్వామి, తిమ్మోతి డేనియల్,నాగరాజు, నాగేశ్వరావు, జలేందర్, సుమత్, అశోక్,సూరిబాబు,రాముడు, హుసేన్,మాదన్న, రమేష్, రత్నం, సూరి, ఆశీర్వాదం, ఆనందం ,ప్రేమరాజు,నాగేశ్వరావు జలందర్ తిమ్మప్ప కరెంటు రాజు దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## కపాస్- కిసాన్ యాప్ తో రైతులకు మేలు: మండల వ్యవసాయ శాఖ అధికారి కె. రాజశేఖర్



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని విఠలాపురం గ్రామంలో బుధవారం రైతు వేదిక లో పత్తి కొనుగోళ్లలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు సిసిఐ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందని, కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి కె రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 26 సంవత్సరానికి సంబంధించి పత్తి మార్కెటింగ్ అమ్మకాలకు ముందస్తు బుకింగ్ చేసుకోవడానికి ఈ యాప్ తప్పనిసరిగా అవుతుందని అన్నారు. దీని ద్వారా రైతులు తమ పంటను సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు వద్ద సులభంగా సమయానికి అమ్ముకోవచ్చని అన్నారు. ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

## రంగసముద్రం రిజర్వాయర్ గేటు ఎత్తివేత.



**శ్రీరంగాపూర్ సూర్యన్యూస్:** రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీరంగాపురం మండలంలోని రంగసముద్రం రిజర్వాయర్కు నీటిమట్టం పెరుగుతున్న నేపథ్యంలో నీటిపారుదల అధికారులు బుధవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ఒక గేటు ఎత్తి నీటిని కిందకు వదలడం జరిగింది. లోతట్టు ప్రాంతాల వారికి ముందస్తుగా సమాచారం ఇచ్చి ఎలాంటి ప్రాణ నష్టం, రైతులకు పంటల నష్టం జరగకుండా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని శ్రీరంగాపూర్ తాసిల్దార్ రాజు తెలియజేయడం జరిగింది.

## గూడూరు నాగప్పకు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంత నాయుడు



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలానికి చెందిన సీనియర్ నాయకులు గూడూరు నాగప్ప మృతిచెందిన విషయం తెలుసుకుని గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు గట్టు మండల కేంద్రంలోని నాగప్ప స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మెగా రక్తదాన శిబిరం నిర్వహించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం మరియు హెల్త్ చెకప్ క్యాంపు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, అలాగే పలువురు యువకులు పాల్గొన్నారు. రక్తదాన కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న అధికారులు మరియు యువకులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ మాట్లాడుతూ ు రక్తదానం మానవతా సేవ అని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా రక్తదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ బుర్రి శ్రీనివాస్, ఎస్బి సీఐ కనకయ్య, డీసీఆర్బీ సీఐ ఉపేందర్, సీఐ అశోక్ రెడ్డి, ఆర్ఐ జగన్, ఎస్సై గోవర్ధన్, ఆర్ఎస్ఐలు గౌస్ పాషా, ప్రశాంత్, శివాజీ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామగిరి వద్ద రాకపోకల నిలిపివేత : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని రామగిరి దుందుభి వాగు వద్ద బుధవారం ఎస్సై నరేష్ సిబ్బంది ఆధ్వర్యంలో బస్సులో ఇతర వాహనాలను రాకపోకలు చేయకుండా నిలిపివేశారు, తెలకపల్లి కల్వకుర్తి మధ్య గల దుందుభి వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తూ ఉండడంతో భారీ క్రేడ్లు ఏర్పాటు చేసి కొన్ని రోజులపాటు వాహనాల రాకపోకలు నిలిపివేశారు, ఈ రహదారి వెంట ప్రజలు ఎవరు ప్రయాణం చేయరాదని ప్రమాదకర పరిస్థితిని వివరించి ఎస్ఐ నరేష్ ప్రజలకు అవగాహన చేశారు.

## నష్టపోయిన పంటలను పరిశీలిస్తాం. ఎంఏఓ



**వంగూరు సూర్య న్యూస్ :** ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని బుధవారం మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పంటల పరిస్థితులను అంచనా వేసేందుకు వ్యవసాయ రెవెన్యూ శాఖల సంయుక్త సమన్వయంతో పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని చేపడతామని ఆమె తెలిపారు. గ్రామ పరిపాలన వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల నష్టాన్ని పరిశీలిస్తామన్నారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంట పరిస్థితులను నమోదు చేస్తామని తెలిపారు. వర్షం నిలిచిన తర్వాత రైతులు తమ పంట పొలాల్లో నీళ్లు నిలువకుండా చూసుకోవాలని తెలిపారు. నీరు నిల్వ ఉండడం వలన వేరు కుళ్ళిపోవడంతో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. పంటలు పునరుద్ధరించుకునే దిశగా రైతులకు కావలసిన సాంకేతిక సూచనలు అందించబడతాయని తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్‌రావు ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని కోకాపేట్ నివాసంలో సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరీష్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి భగవంతుడు సత్యనారాయణరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రంగినేని అభిలాష్ రావు, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు వేపల్లి గణేష్ రావు, యాపట్ల ప్రసాద్ రావు మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎ 1 పరీక్ష తేదీలలో మార్పులు - డిఈఓ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** బుధవారం భారీ వర్షం కారణంగా జిల్లాలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.ప్రవీణ్ కుమార్ సెలవు ప్రకటించారు. బుధవారం 6,మరియు 7 తరగతుల నిర్వహించాల్సిన గణిత పరీక్ష. 8, 9, 10 తరగతి లకు నిర్వహించాల్సిన తెలుగు పరీక్షను వర్షం కారణంగా రద్దుచేశారు. పరీక్షల నిర్వహణ గురించి బుధవారం సూర్య విలేకరి డీఈఓ ను వివరణ కోరగా, ఈరోజు 6 , 7 తరగతి లకు గణితము. 8, 9, 10 తరగతులకు తెలుగు పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల కు తెలియజేస్తామన్నారు.. ఈ నెల 31 న 6 ,7 తరగతులకు జనరల్ సైన్స్ మరియు 8, 9 ,10 తరగతులకు హిందీ నిర్వహించాలన్నారు. 8,9,10 తరగతులకు వంబర్ 1న ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణను విధిగా ఎం ఈ ఓలు మరియు క్లస్టర్ హెడ్మాస్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు.పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని డీఈవో తెలిపారు.

## చంద్రసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న వేళ అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు చారగొండ అచ్చంపేట వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వాగులు, నదులు, చెరువులు, కుంటలు, బారి ప్రవాహంతో ప్రవహిస్తున్న వేళ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యల్లో చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సహస్రార్జున జయంతి వేడుకలు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం ఎస్ ఎస్ కేసమాజ్ ఆధ్వర్యంలో కార్తీక సప్తమి సహస్రార్జున జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంతకు ముందు మహిళలు పురుషులు ప్రత్యేక తలపాగా ధరించి పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో ఘనంగా ఎస్ ఎస్ కె సమాజ్ ఆరాధ్యుడు సహస్రార్జునుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజ్ పెద్దలు మార్గదర్శనం చేస్తూ రాద్యుని బాటలో నడవాలనిసిచించారు. ఎస్ ఎస్ కే సమాజ్ సభ్యులు అని రంగాల్లో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగాకట్టుకున్నాయి.

## పాఠశాలలకు వంట సామగ్రి పంపిణీ



**మక్తల్ సూర్యన్యూస్:** పట్టణ కేంద్రంలోని ఎంఈ కార్యాలయము ఆవరణలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంట సామాగ్రిని మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు సరఫరా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంఈఓ అనిల్ గౌడ్,బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగేశ్వరయ్య, బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ నాగార్జున, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్, గణేష్, రాములు, చెన్నయ్య గౌడ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందము పాల్గొనడం జరిగింది.

# విత్తన పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా కంపెనీలు సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల సూర్య న్యూస్ :** బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలో విత్తన పత్తి సాగు చేస్తున్న రైతులకు ఆయా కంపెనీల పెండింగ్ చెల్లింపులు, ఒప్పందం విషయంలో ఉన్న సమస్యలపై కంపెనీలు, సీడ్ ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించారు. విత్తన పత్తి పంటకు ధరలు, చెల్లింపు విషయంలో కంపెనీలు ఒప్పందం చేసుకున్న ప్రకారం వ్యవహరించి, రైతులకు ఇబ్బందులు లేకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది జిల్లాలో సుమారు 46 వేల ఎకరాల్లో 36,430 మంది రైతులు విత్తన పత్తి సాగు చేసినట్లు చెప్పారు. వీరికి దాదాపు రూ.261 కోట్ల బకాయిలు ఉన్నందున సాధ్యమైనంత తొందరగా చెల్లించేలా కంపెనీల ప్రతినిధులు తమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు. విత్తనపత్తి సాగు విషయంలో 2025 - 26 సంవత్సరానికి ఇంకా ఒప్పందం చేసుకోని కంపెనీలు నవంబర్ 10 లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గత 30 ఏళు ్లగా విత్తన పత్తి పంటకు ప్రఖ్యాతిగాంచిన జోగులాంబ గద్వాల జిల్లాలో కొంతకాలంగా ఒప్పందం, చెల్లింపుల విషయంలో సమస్యలు వస్తుండడం సరికాదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి కంపెనీలు సహకరించకుంటే వారి లైసెన్స్ రద్దు చేసేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్గనైజర్లు వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చెల్లింపులు, ఒప్పందం విషయంలో ఉన్న సమస్యలను ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కొన్ని కంపెనీలు ఏళ్ల తరబడిగా బకాయిలు చెల్లించడం లేదని, ఫలితంగా చిన్న ఆర్గనైజర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. నాలుగైదు కంపెనీలు చేసుకున్న ఒప్పందం కంటే తక్కువ ధరలు చెల్లిస్తున్నాయని, సకాలంలో చెల్లింపులు చేయడం లేదని విమర్శించారు. అనంతరం ఆయా కంపెనీల వారీగా గత సీజన్లో ఉన్న బకాయిలు, సాగు చేసిన విస్తీర్ణం వివరాలు, ఒప్పందం చేసుకోవడంలో ఉన్న సమస్యల గురించి క్షుణ్ణంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, ఏడిఏ సంగీతలక్ష్మి, సీడ్ ఆర్గనైజర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, వివిధ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, పలువులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో వర్ష బీభత్సం

- ఉప్పొంగిన వాగులు వంకలు
- లోతట్టు ప్రాంతాలు స్తంభించిన జనజీవనం
- జలమయమైన రహదారులు
- పంట చేలు భారీగా నష్టం
- పరిశీలించి సహాయక చర్యలు చేపట్టి అధికారులు



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుండి కల్వకుర్తిలో వర్షం బీభత్సం సృష్టించింది. వాగులు, వంకలు, ఉప్పొంగి పారుతున్నాయి. రహదారులు సైతం జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్వకుర్తి మండలం లోని రఘుపతిపేట దుందుభి వాగు ప్రమాదకరంగా పారుతుండడంతో తెలకపల్లికి రాకపోకలు నిలిచిపోయాయి. తురకలపల్లి, పంజుగుల తదితర గ్రామాల వాగులు ఉధృతంగా ప్రవహిస్తునడంతో రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భారీ వర్షాల నేపథ్యంలో జనజీవనం స్తంభించిపోయింది. చేతికొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కోతకొచ్చిన వరి పంట నేల కోరిగింది, పత్తి పంట చేనులోనే తడిసి ముద్దయిపోయింది. వేరుశనగ సాగు చేస్తే పొలాలు జాలువారి నీటిలోనే పంట కొట్టుకుపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కల్వకుర్తి ఆర్డీవో మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, ఎస్సై మాధవరెడ్డి లు మండలంలోని వెంకటాపూర్ లో పర్యటించారు. కే ఎల్ ఐ కాలువ నీరు ఉధృతంగా ప్రవహించి గ్రామం వైపు వెళ్తుండడంతో జెసిబిల సాయంతో అధికారులు మొరం పోయించి



గ్రామంలోకి నీళ్లు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. తోటపల్లి కల్వర్టు వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించి ప్రజలు కల్వర్టు దాటకుండా అధికారులు చర్యలు చేపట్టారు. కల్వకుర్తిలో 160 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకి రావద్దని ప్రజలకు సూచించారు. ఎక్కడైనా ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే అధికారులకు సమాచారం చేరవేయాలని కోరారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగి జలమయమయ్యాయి. వెంటనే పరిస్థితులను కమిషనర్ మహమూద్ షేఖ్ పరిశీలించి జెసిబిల సాయంతో నీటిని ముందుకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు.

# నవంబర్ 3 నుంచిడయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం

### - కాంటాక్ట్ నంబర్ 0850 6281182

### - నవంబర్ 3వ తేదీ 11:00 , 12:00 వరకు



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** నారాయణ పేట జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసు కోవడానికి వినూత్న రీతిలో “డయల్ యువర్ ఎస్పీ” కార్యక్రమం నవంబర్ 3వ తేదీన ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహి స్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా ప్రజల ఫిర్యాదులు, సూచ నలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు. జిల్లా ప్రజలు తమసమస్యలను నేరుగాఎస్పీతో పంచు కోవడానికి ఈ కార్యక్ర మాన్ని వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. నవమర్ 3నా సమయం: ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకుఫోన్ నంబర్: ?? 0850 6281182ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారా నికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమనీ తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి రూరల్, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757